

పెన్నెల్లి సోదరులకు
14 రోజుల రిమాండ్

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



ఆర్టీసీని మరింత విస్తరిస్తాం.. కొత్తగా
373 కాలనీలకు బస్సులు


సంపుటి : 03 సంచిక : 299 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, శుక్రవారం 12-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలి



- ఏపీలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.
- గురువారం జరిగిన లోక్ సభ సమావేశంలో విషయాన్ని ఎంపీ ప్రస్తావించారు.
- మొంథా తుఫాను కారణంగా రాష్ట్రంలోని రైతులు నష్టపోయారన్నారు.

ఏపీలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మిగతా 2లో

ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు సాధిస్తున్న అసాధారణ విజయాలు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను పెంచాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు.

ప్రపంచంలో ఏ దేశం వెళ్లినా ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే వ్యక్తులు తెలుగువారేన్నారు.

ప్రపంచంలోని ఏ దేశంలోనైనా విదేశీ విద్య కోసం విదేశాలకు వెళ్లేవారిలో అధిక శాతం తెలుగువారే ఉంటారన్నారు.

ప్రపంచం తెలుగువారి ప్రతిభను గుర్తించిందని, అది మన బ్రాండ్ అని ఆయన పేర్కొన్నారు.

విశాఖ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్ర బ్రాండ్‌ను తాము సరిదిద్దామని, ఈ సదస్సు ద్వారా 13.26 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, దీనివల్ల 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని ప్రకటించడానికి తాను గర్వపడుతున్నానని తెలిపారు.

### ఏ దేశం వెళ్లిన అత్యధిక తలసారి ఆదాయం

## సంపాదించేది తెలుగువారే

గణనీయమైన ఆర్థిక పురోగతి

సాగునీటి నిర్వహణ.. భూగర్భజలాల పెంపుపై ప్రత్యేక దృష్టి

విద్యుత్ రంగంలో సంస్కరణలు, భవిష్యత్తు లక్ష్యాలు

హెచ్‌ఆర్‌డి కేంద్రం, మూడు ఆర్థిక కేంద్రాల ఏర్పాటు



సాధిస్తున్న అసాధారణ విజయాలు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను పెంచాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ... నాయుడు మిగతా 2లో

## స్థూల ఉత్పత్తిపై చంద్రబాబు అబద్ధాలు చెప్పారు




- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తైనా కూడా.. ఇంకా గతం గురించే మాట్లాడుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి(ఆర్థిక) బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు.
- ఏడాదిన్నర అయినా కూడా ఇంకా గతం గురించే మాట్లాడుతున్నారు.
- ఆర్థిక వ్యవస్థ విధ్వంసం అయ్యింది అని చంద్రబాబు వ్యూహాత్మకంగా చెప్పారు. మిగతా 2లో

## గోల్డ్ కార్డ్ స్కీమ్‌ను ప్రకటించిన డోనాల్డ్ ట్రంప్..!

అమెరికా-వెనిజులా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి.

ఈ క్రమంలో వెనిజులా తీరంలో భారీ చమురు ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.



అమెరికా-వెనిజులా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో వెనిజులా తీరంలో భారీ చమురు ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అధ్యక్షుడు మిగతా 2లో

## నడి సముద్రంలో వెనెజువెలా ట్యాంకర్ సీజ్

హెలికాప్టర్ లో వెళ్లి ఆయిల్ షిప్ పై దిగిన అమెరికా సైనికులు

వెనెజువెలా నుంచి క్యూబాకు వెళుతున్న షిప్



వెనెజువెలా విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. పదవి నుంచి దిగిపోవాలని వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను ఇప్పటికే హెచ్చరించిన ట్రంప్.. ఇటీవల కరీబియన్ సముద్రంలో మిగతా 2లో

### నీ బాగోతం అంతా

## ఆధారాలతో బయటపెడతా

సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు

2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీ ఏమైందని సూటి ప్రశ్న

జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను వంచించారని ఆరోపణ

యువత ఆకాంక్షలకు ఓయూ గడ్డపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్



తనను ఉద్దేశించి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కౌంటర్ ఇచ్చారు.కృష్ణారావు నన్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం ఆయన ఫ్రస్ట్రేషన్‌ను బయట పెడుతోందన్నారు. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు రెండు మూడు రోజుల్లో మీడియా సమక్షంలోనే ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. ఇవాళ బోయినపల్లిలో మిగతా 2లో

ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీని కలిశారు.

కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో పాటు ఇవాళ ఉదయం పార్టీ పెద్దలను కలిసిన రేవంత్ రెడ్డి..

రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై వారితో చర్చించినట్లు సమాచారం. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలు తీరుపై సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలకు సీఎం వివరించారు.

ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం, పెట్టుబడుల వివరాలను సోనియాకు వివరించినట్లు తెలుస్తోంది.

ఈ నెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ప్రభుత్వం నిర్వహించిన సమ్మిట్ గ్రాండ్ సక్సెస్ అయింది.

### తెలంగాణ రైజింగ్ విజన్

## డాక్యుమెంట్ ఆవిష్కరణ

సీఎంకు ఖర్గే, ప్రియాంక ప్రశంసలు



ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీని కలిశారు.కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో పాటు ఇవాళ ఉదయం పార్టీ పెద్దలను కలిసిన రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై వారితో చర్చించినట్లు సమాచారం. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలు తీరుపై సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలకు సీఎం వివరించారు. అలాగే ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం, పెట్టుబడుల వివరాలను సోనియాకు వివరించినట్లు తెలుస్తోంది. కాగా ఈ నెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ప్రభుత్వం నిర్వహించిన సమ్మిట్ గ్రాండ్ సక్సెస్ అయింది. భారీగా పెట్టుబడులను ఆకర్షించగలిగింది. మిగతా 2లో

## వరద ముప్పులేని నగరం కావాలి..



- ఏప్రిల్ నాటికి డీ సిల్టింగ్ పూర్తిచేయాలి
- పర్యవేక్షణ బాధ్యతల్లో నివాసితులను భాగస్వామ్యం చేద్దాం: హైడ్రా కమిషనర్
- అసాధారణ వర్షాలు పడుతున్నాయి.. ఒకే రోజు 10 నుంచి 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదౌతోంది.

అసాధారణ వర్షాలు పడుతున్నాయి.. ఒకే రోజు 10 నుంచి 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదౌతోంది. ఇలాంటి సమయంలో వరదనీరు సాఫీగా సాగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. మిగతా 2లో

### చంద్రబాబు ఏం చెబితే

## పవన్ అదే మాట్లాడుతున్నారు

చంద్రబాబు చెప్పినట్టే పవన్ వికృత క్రీడ ఆడుతున్నారు

దేవుడి పేరుతో కూటమి నేతలు రాజకీయాలు చేస్తున్నారని ఫైర్

లోకేశ్ అజ్ఞాని అయితే, పవన్ అంతకంటే పెద్ద అజ్ఞాని అంటూ వ్యాఖ్య



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా 2లో

### విద్యుత్ ఛార్జీల పెంపునకు

## ఏపీఈఆర్సీ సిద్ధమవుతోంది

చౌరబాటుదారుల ఓట్ల కోసమే!

నమ్మి ఓటేస్తే ఇంత షాకిస్తారా..?

ఆ భారాన్ని కూటమి ప్రభుత్వమే భరించాలి: షర్మిల

కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల తీవ్ర విమర్శలు

ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వమే విద్యుత్ భారాన్ని భరించాలని డిమాండ్



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చెప్పే మాటలకు, చేసే చేతలకు పొంతన లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. మిగతా 2లో

## మీరు నాకు చెప్పొద్దు.. నా అనుభవం 30 ఏళ్లు!



- లోక్‌సభలో అమిత్ షా, రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం
- మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదని రాహుల్‌కు స్పష్టం చేసిన షా
- ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ

లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మిగతా 2లో

## అయ్యప్ప స్వామి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి.....




**ఆలేరు డిసెంబర్ 11.(అఖండభూమి న్యూస్):** అయ్యప్ప స్వామి కరుణాకటాక్షంతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని టిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం అన్నారు. గురువారం నాడు రంగారెడ్డి జిల్లా మల్ శెట్టిగూడెం వీర హనుమాన్ దేవాలయంలో అల్వాల వెంకట రెడ్డి దంపతులు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి వారి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ స్వామివారి మహిమలను వివరించారు. అయ్యప్ప స్వామి అడుగుజాడలలో నడవడం వలన సత్ప్రవర్తన వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు....

## స్వగ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న గొంగిడి కుటుంబ సభ్యులు...



**యాదగిరిగుట్ట డిసెంబర్ 11. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారంనాడు జరుగుతున్న మొదటి విడత సర్పంచ్, వార్డు అభ్యర్థుల ఎన్నికలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి వెన్నుముకగా నిలిచే ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని, గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే అభ్యర్థులను ఎన్నుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు.

## సిపిఎం అభ్యర్థుల గెలుపు ద్వారానే గ్రామాల అభివృద్ధికి సహకరించాలి....

సిపిఎం జిల్లా నాయకులు వెంకటరెడ్డి....




**రామన్నపేట డిసెంబర్ 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని దుబ్బాక గ్రామ సర్పంచ్గా సిపిఎం పార్టీ బలపరిచిన గట్టు నరసింహ, మునిపంపుల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొడ్డుపల్లి వెంకటేశం, ఇస్కిల్ల గ్రామ సిపిఎం అభ్యర్థిగా మేడబోయిన పద్మ శ్రీనివాసులను గెలిపించాలని కోరుతూ సిపిఎం జిల్లా నాయకులు మామిడి వెంకట్ రెడ్డి గురువారం నాడు ఆయా గ్రామాలలో సిపిఎం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ చేస్తున్న పోరాటాలను వివరించారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి, గ్రామ మౌలిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లాక్ స్థాయి క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి....



**ఆలేరు డిసెంబర్ 11.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మేరా యువభారత సౌజన్యంతో, ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 14 నుండి 15 వరకు నిర్వహిస్తున్న ఆలేరు బ్లాక్ స్థాయి క్రీడా పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య కోరారు. గురువారం నాడు ఆయన అఖండ భూమిని న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ బాలుర భాగంలో కబడ్డీ, షటిల్, 100 మీటర్ల రన్నింగ్, బాలిక విభాగంలో తగ్గ ఫర్ (తాడు లాగడం), షటిల్, 100 మీటర్ల రన్నింగ్ క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రీడలు ఉదయం 10 గంటల లోపు ఫ్రెండ్స్ క్లబ్ మైదానంలో హాజరుకావాలని సూచించారు. క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు బహుమతిగా అందజేస్తామని అన్నారు. క్రీడాకారులు మరిన్ని వివరాల కోసం 984838764 చరవాణి నెంబర్ను సంప్రదించాలని సూచించారు.

## రైస్ మిల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న గొంగిడి దంపతులు




**మోట కొండూరు డిసెంబర్ 11.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య నూతనంగా నిర్మించిన రైస్ మిల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు యాదయ్యను అభినందించారు. ప్రజల నమ్మకాన్ని మమ్ము చేయకుండా తన వ్యాపారాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మోట కొండూరు మాజీ జడ్పీటీసీ సభ్యులు పల్ల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## ఓటు హక్కును వినియోగించుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శిలు....



**ఆలేరు డిసెంబర్ 11. (అఖండభూమి న్యూస్):** గురువారం నాడు జరిగిన సర్పంచ్, వార్డు సభ్యుల మొదటి విడత ఎన్నికల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి గెలుపు ద్వారా గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని మంతపురి గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి పల్లె శ్రీనివాస్ గౌడ్ తన సతీమణి లక్ష్మితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామాల అభివృద్ధి ద్వారా దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు ప్రజల పక్షాన నిలిచే అభ్యర్థులను గెలిపించుకొని, నిత్యం ప్రజాక్షేత్రంలో నిలిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం అభ్యర్థి సురేష్ గెలుపు ద్వారా గ్రామం మరింత అభివృద్ధి చెందుతుంది

సురేష్ గెలుపు కోసం కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం....




**భువనగిరి డిసెంబర్ 11. (అఖండభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం అభ్యర్థి రాయపురం సురేష్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గురువారం నాడు ఈ యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి, అన్నపూర్ణ లు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సురేష్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే వారికి అవకాశం ఇవ్వాలని చెప్పారు. ప్రజా ప్రభుత్వం నూతన పెన్షన్, అభివృద్ధి పథకాలను అందించడంతో పాటు గ్రామ మౌలిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు ఏదునూరి మల్లేష్, గునుగుంట్ల శ్రీనివాస్, సర్పంచ్ అభ్యర్థి రాయపురం సురేష్, వార్డు సభ్యుల పోటీదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలిశాల మురళి, బొల్లెపల్లి అశోక్, మైలారం వెంకటేష్, సిపిఎం నాయకులు అబ్దుల్లాపురం వెంకటేష్, ఏదునూరి వెంకటేష్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# అమిత్ షా వ్యాఖ్యలు సమంజసం కాదు....



భువనగిరి ఎంపీ చామల...

ఆలేరు డిసెంబర్ 11. (అఖండభూమి న్యూస్): గురువారం నాడు జరిగిన పార్లమెంటు సమావేశాలలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు సమంజసం కాదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ అమిత్ షా మాట్లాడిన మాటలను ఒక ఉద్దేశంతో ఉన్నాయని ఆరోపించారు. ప్రజల దృష్టి మరల్చడానికి బుల్డోజు చేయాలనుకున్నట్లే వారి వ్యవహారం కనిపిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రతిపక్ష పార్టీల సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఈ దేశ ప్రస్తుత పరిస్థితులపై ఓటర్లలోకి చొరబడిన వారిని తొలగిస్తున్నాం అని హోంమంత్రి చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీహార్ రాష్ట్రంలో ఎస్ఐఆర్ చేసిన తర్వాత అక్కడ నకిలీ ఓట్లు, డబుల్ ఈపిసిఐసి నెంబర్లు ఎందుకు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారం నిజంగా చొరబడిన వాళ్లను తొలగించడం కాదని అన్నారు. పేరుకు మాత్రమే చేస్తున్న తెల్ల ఉతుకులాంటిదని అభివర్ణించారు. ఈ వ్యవహారం ప్రజల దృష్టిని అసలు సమస్యల నుండి మళ్ళించడానికి చేస్తున్న కుట్రగా అనుమానం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ అడిగిన 2023 లో ప్రధాన ఎన్నికల కమిషనర్ కి ఇచ్చిన ఇమ్యూనిటీ ఎందుకు అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సీఈసీ నియామక ప్రక్రియలో చీఫ్ జస్టిస్ ను ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యానికి కీలకమైన అంశాలకు ఎందుకు జవాబు చెప్పడం లేదని నిలదీశారు. ప్రజల దృష్టిని మరల్చడానికి చేస్తున్న కుట్రలను మానుకొని, దేశ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు....

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి






ప్రజలను కోరిన ప్రభుత్వ విప్ బీర్ల.....

**వలిగొండ డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ప్రజలను కోరారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని దుప్పల్లి, నర్సపూర్ గ్రామలలో రెండవ విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నాకు తోడుగా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తే ఎద్దుల బండికి ఇరుసు తరహాలో ముందుకు వెళ్లి, నిధులు తెచ్చి, గ్రామాల అభివృద్ధికి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అందించిన చీరలు బావుల వద్ద, గడ్డి మోపులకు, పంట బెదురుకు వాడుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఇచ్చిన చీర గ్రామాల్లో ప్రతి ఒక్కరు కట్టుకుంటున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండి, ఆశీర్వదించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్, వార్డు పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# ఓటు హక్కును వినియోగించుకున్న ప్రభుత్వ విప్....





**యాదగిరిగుట్ట డిసెంబర్ 11.(అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని సైదాపూర్ గ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు అని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్, వార్డు సభ్యుల పనితీరు గొప్పతనాన్ని వివరించారు. ప్రజలంత సకాలంలో ఓటు వేయాలన్నారు, ఓటు చాలా విలువైనదని తెలిపారు, ఓటు హక్కును ప్రజలంత వినియోగించుకోవలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## స్ట్రెక్చర్ సహాయంతో ఓటు హక్కు వినియోగించుకున్న మహిళ



**ఆలేరు డిసెంబర్ 11. (అఖండభూమి న్యూస్):** సర్పంచ్ మొదటి విడత లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం గ్రామానికి చెందిన ఓ మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, గురువారం నాడు జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేసేందుకు స్ట్రెక్చర్ సహాయం ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆ మహిళ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన తన ఓటు హక్కును స్ట్రెక్చర్ సహాయంతో వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో గ్రామ పంచాయతీల ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయనే దృఢ సంకల్పంతో ఈ ఓటు హక్కును వినియోగించుకున్నానని అన్నారు. తన ఓటు హక్కు కోసం సహాయం చేసిన పలువురికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.....

## సర్పంచ్ ఎన్నికలలో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య



**ఆత్మకూరు ఎం డిసెంబర్ 11. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని పారుపల్లి గ్రామంలో తన సతీమణి సువర్ణ, సోదరుడు రాములతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంత తమ ఓటు హక్కును వినియోగించుకొని, ప్రజాస్వామ్య మనుగడ కోసం తీర్పు ఇవ్వాలని కోరారు....

## స్థానికంలో అధికార పార్టీ హవా

-పదిమంది కాంగ్రెస్ మద్దతుదారులు ఏకగ్రీవం..

-చక్రం తిప్పుతున్న నియోజకవర్గం ఇన్చార్జ్ వినయ్ రెడ్డి..

-డీలపడ్డ బిజెపి-టిఆర్ఎస్ పార్టీలు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్ హవా కొనసాగుతుంది. ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి నియోజకవర్గంలో నిత్యం పర్యటిస్తూ తనదైన శైలిలో నాయకులను, కార్యకర్తలకు నూతన ఉత్సాహాన్ని నింపుతూ చక్రం తిప్పుతుండడంతో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు మిర్ధపల్లి, దేగాం, సుర్ బిర్యాల్, అబ్రాద్ తాండ, గంగార మంద, సింగంపల్లి తాండ, మాదాపూర్, కొత్తపల్లి, మెట్టు, రామస్వామి క్యాంప్, పదిమంది సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈనెల 17న జరిగే ఎన్నికల్లో అధికార పార్టీకి 70 -80 సర్పంచులను గెలుచుకుంటుందని చర్చ జోరుగా సాగుతుంది. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ ఎక్కువ సర్పంచులను గెలుచుకుంటే రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో బిజెపి-బిఆర్ఎస్ పార్టీలపై తీవ్ర ప్రభావం పడుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అధికార పార్టీ జోరుకు, వినయ్ రెడ్డి తిప్పుతున్న చక్రానికి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు డీలపడ్డాయి. బిజెపి, బిఆర్ఎస్ పార్టీల ప్రతినిధులు స్థానిక ఎన్నికల్లో అందుబాటులో లేకపోవడం తో కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చిన అంశంగా మారింది. వినయ్ రెడ్డి సీనియర్, జూనియర్ అని తేడా లేకుండా అందరిని చేరదీస్తున్నడంతో నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం కనబడుతుంది. ప్రతిపక్ష పార్టీలు వినయ్ రెడ్డి పై ఆరోపణలకే పరిమితమైతే, తన స్టైలే వేరు అన్నట్టు వినయ్ రెడ్డి తన పని తాను చేసుకుంటూ స్థానికంలో ముందడుగు వేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జోరును ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయి.

అఖండ భూమి

శుక్రవారం 12 - 12 - 2025

# బడ్జెట్ లో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి 5 వేలకోట్లు కేటాయించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు

వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ

డిసెంబర్ 20న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు..

డిసెంబర్ 23న ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా....

సమస్యలు పరిష్కారం కాకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం..

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు

ముగిసిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు

నూతన కమిటీ ఎన్నిక

పలు తీర్మానాలు ఆమోదించిన ప్రతినిధులు




**సూర్యాపేట, డిసెంబర్ 11,(అఖండ బూమి న్యూస్ ):** కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి రమణ బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్( వర్దిల్లి బుచ్చి రాములు నగర్ )లో గత మూడు రోజులుగా జరుగుతున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహా సభలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 20న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. డిసెంబర్ 23న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద వేలాదిమంది కల్లుగీత కార్మికులతో మహా ధర్నా చేపడతామన్నారు. ప్రభుత్వం దిగి రాకుంటే అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. వృత్తిని ఆధునికరించి, నీరా తాటి, ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతి, యువకులకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. అభివృద్ధి పేరుతో తాటి, ఈత చెట్లను నరికి వేయడం మూలంగా గీత వృత్తి రోజురోజుకు అంతరిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బహుళ జాతి సంస్థల లాభాల కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు. ఎన్నో పోషక విలువలు ఉన్న కల్లును ప్రచారం చేయకుండా బడా వ్యాపార వర్గాల ప్రయోజనాల కోసం పాలకులు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం ను ఆదాయ వనరుగా చూస్తూ విచ్చలవిడిగా మద్యానికి పర్మిషన్ ఇవ్వడం మూలంగా ఆ మద్యానికి బానిసై లక్షలాది కుటుంబాలు మృత్యువాతన పడుతున్నాయన్నారు. మద్యం వల్ల జరిగే నష్టాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం చేయాలన్నారు. కల్తీ కల్లు పేరుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్న కల్లుగీత వృత్తికి నష్టం కలిగించే చర్యలకు పాలకులు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గీతా కార్మికుల సంక్షేమం కోసం ఏ ఒక్క పథకం ప్రవేశపెట్టలేదన్నారు. దేశీయ వస్తువులను వాడండి అని ప్రధాని మోడీ చెబుతూ ప్రకృతి పానీయం నీరా, కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదని ప్రశ్నించారు. సాఫ్ట్ డ్రింకులను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటున్నాయని విమర్శించారు. వీరికి మాత్రం ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లభిస్తుంది కానీ కల్లు వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద కలిగిత కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. తమ హక్కుల సాధన కోసం కల్లుగీత కార్మిక సంఘం నాయకత్వం ఐక్యంగా ఉద్యమించాలని అప్పుడే కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కోటికి పైగా తాటి ఈత చెట్లు ఉన్నాయని, దీని ఆధారంగా లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న కల్లుగీత వృత్తికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్రంలో కల్లుగీత సొసైటీలలో 2,23,000ల మంది గీతా కార్మికులు ఉన్నారన్నారు. 4000 సొసైటీలు, 3600 టి ఎఫ్ టి లు ఉన్నాయని చెప్పారు. కల్లుగీత వృత్తిలో ఉపాధి, ఆధునీకరణ పద్ధతులు అవలంబించడం కోసం టాడి కార్పొరేషన్ ఉన్నప్పటికీ దాని కృషి నామమాత్రంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం 60,70 కోట్లు మాత్రమే కేటాయించి,25,30 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణ కు ఇటీవల కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేపట్టి సంవత్సరం దాటినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కేవలం 20,000 మందికి మాత్రమే కాటమయ్య రక్షణ కవచం ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కల్లుగీత కార్మికులకు పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షల పెంచుతామని ఇచ్చిన హామీలు నీటి మూటలు గాని మిగిలిపోయాయని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనములో గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ప్రారంభించ లేదన్నారు. 8 కోట్లు వెచ్చించి నిర్మించిన మిషనరీ తుక్కుబట్టి పోయిందన్నారు. హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ ప్రభుత్వ విధానాల మూలంగా మూతబడిందని ఆందోళన వ్యక్తం చేశారు. 50 సంవత్సరాలు పైబడిన గీతా కార్మికుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఏండ్లు గడుస్తున్నా అతి గతి లేదన్నారు. గీత కార్మికులందరికీ బైకులు ఇస్తామని, గత ప్రభుత్వం ఆశ చూపించింది కానీ ఇవ్వలేదన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఇస్తామని చెప్పింది తప్ప నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని 560 జీవో ఉన్నప్పటికీ అమలు కావడం లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన ఈ జీవోను సవరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జీవో ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. కల్లు గీత వృత్తిలో ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నందున సభ్యులందరికీ గీతన్న బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్గూరి గోవింద్, రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, నాయకులు ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, నోముల వెంకన్న, వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. కల్లుగీత కార్మిక సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభల ముగింపు సందర్భంగా 19 మందితో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, 105 మందితో రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం.వి రమణ, ప్రధాన కార్యదర్శిగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఎల్గూరి గోవింద్, బోలగాని జయరాములు, గౌని వెంకన్న, బాలే వెంకట మల్లయ్య, ఉషగాని వెంకట నరసయ్య, గౌని సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శులుగా ఎస్ రమేష్ గౌడ్, బండ కింది అరుణ్ గౌడ్, బూడిద గోపి, చౌగాని సీతారాములు, ఎస్ వెంకట్ గౌడ్, బుర్ర శ్రీనివాస్, యమ గాని వెంకన్న, సహాయ కార్యదర్శిలుగా మడ్డి అంజిబాబు, కొండం కరుణాకర్, రాగిరి కృష్ణయ్య( మరొకటి కోఆప్షన్ పెట్టారు ) లను ఎన్నుకున్నారు.లికల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలో ఆమోదించిన తీర్మానాలు కల్లుగీత వృత్తికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలి నందనంలోని నీరా మరియు తాటి ఉత్పత్తుల కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలి. కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి. ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పునరుద్ధరించాలి. కల్లుగీత కార్మికులకు బడ్జెట్ లో 5000 కోట్లు కేటాయించాలి. కల్లును ప్రభుత్వమే ప్రచారం చేయాలి. కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచుతానన్న పింఛన్ 4వేలకు పెంచాలి. కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న ఎక్స్గ్రేసియా ఐదు లక్షల నుండి 10 లక్షల కు పెంచాలి. పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేసియాలు వెంటనే విడుదల చేయాలి.

## సర్పంచ్ ఎన్నికలలో కొనసాగుతున్న హస్తం హవా



**ఆలేరు డిసెంబర్ 11. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నాడు జరిగిన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. అనేక చోట్ల ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీ విజయం సాధించడం గమనార్హం. ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీకి తగిన బుద్ధి చెబుతామని కలలుగన్న వారికి ఈ ఫలితాలతో తీరని నిరాశే మిగిలిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి భారీ విజయాన్ని అందించిన ప్రజల ఆశలను నిజం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాలలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు పనిచేయాలని పిలుపునిచ్చారు.....

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన : తోకల వెంకన్న...!



**చండూరు మున్సిపాలిటీ... డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజు చండూర్ మున్సిపాలిటీ లో 8 వ వార్డ్ లో బొమ్మకంటి మల్లయ్య గారు మరణించారు అట్టి పార్థివదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి, తక్షణ ఆర్థిక సాయంగా 10000, రూపాయలు అందజేసిన చండూర్ మున్సిపల్ ఛైర్ పర్సన్, %ఒ%చండూర్ మండల మాజీ %పీూ%, తోకల వెంకన్న,వారితో కారింగు యాదయ్య గారు, గంట యాదగిరి గారు సంగెపు నాగరాజు గారు, గండూరి చంద్రమౌళి గారు, సంగెపు సురేష్ గారు, సోము రవి,తదితరులు పాల్గొన్నారు...

## మొదటి విడత గ్రామపంచాయతీ ఎలక్షన్ ఫలితాలు



**సూర్యాపేట, డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట మండలం ??రామన్నగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఆరాల శైలజ వెంకటేశ్వర్లు ఘన విజయం. ??దాస్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరచిన నూనవత్ బాలు ఘన విజయం. ??పిన్నాయి పాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరచిన చింత భవాని మధు 380 ఓట్లతో ఘన విజయం. ??కెటి అన్నారం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరచిన కురెళ్ళి శరభాచారి 151 ఓట్లతో ఘన విజయం. ??కాసరబాద గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరచిన కోతి గోపాల్ రెడ్డి గారు 1400 ఓట్లతో ఘన విజయం. ??కేసారం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరచిన రేఖ రమణ సతీష్ గౌడ్ ఘన విజయం. ??యండ్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరచిన తాటిపాముల సుధీర్ 683 ఓట్లతో ఘన విజయం. సపావట్ తండాలో అభ్యర్థి సపావత్ వనజ విజయం. ??లక్ష్మీ తండాలో అభ్యర్థి లునావత్ విష్ణు నాయక్ విజయం. ??రామచంద్రాపురం గ్రామంలో అభ్యర్థి కావ్య విజయం. ??సోలిపేట గ్రామంలో అభ్యర్థి బీరవోలు కృష్ణారెడ్డి విజయం

## ఖమ్మం నియోజకవర్గం గ్రామ పంచాయతీ ఎన్నకల్లో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్....






**డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పుట్టి ముంచిన వర్గ విభేదాలు,కొంతమంది పార్టీ నియమించిన ఎన్నికల ఇంచార్జులు...... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి మండల ఇంచార్జులుగా చెలామణి అవుతున్న కొంతమంది నాయకుల అత్యుత్సాహం వలన కాంగ్రెస్ పార్టీ అయిదు గ్రామ పంచాయతీలు కోల్పోవాల్సి వచ్చిందనీ వాపోతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.... ఖమ్మం నియోజకవర్గంలో ఏకైక మండలం రఘునాథపాలెం మండలంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 32 గ్రామ పంచాయితీల్లో ఎన్నికలు జరగగా 10 గ్రామ పంచాయతీలలో %దీ=ూ% పార్టీ అభ్యర్థులు ఘన విజయం.... ఐదు గ్రామ పంచాయతీలు స్వల్ప మెజారిటీతో చేజార్చుకున్న %దీ=ూ% పార్టీ.... మొత్తంగా ఎన్నికల్లో ఇరు పార్టీల గెలుపు ఓటములపై పూర్తి ఆధారాలతో సమగ్ర వార్తా కథనం రేపు ఉదయం మన "జనం ముచ్చట"న్యూస్ ఛానెల్లో......

## పిన్నాయిపాలెం సర్పంచిగా చింత భవాని మధు



**సూర్యాపేట, డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట రూరల్ మండలం పిన్నాయిపాలెం సర్పంచిగా చింత భవాని మధు 370 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 8కి 8 వార్డులు కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. పార్టీ పెద్దలకి, గ్రామ ప్రజలకి, గ్రామ నాయకులకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మొండోని రాయి తండ గ్రామ సర్పంచ్ గా నేనావత్ తేజ్య నాయక్

15 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు

కాంగ్రెస్ పార్టీల నాయకుల మద్దతుతో నేనావత్ తేజ్య నాయక్ సంచలన విజయం

షాద్ నగర్ నియోజక వర్గంలోని అత్యంత భారీ మెజార్టీ..






**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం అఖండ భూమి డిసెంబర్ 11:** మొండో ని రాయి తండ గ్రామంలో 15 ఓట్ల భారీ మెజార్టీతో నేనావత్ తేజ్య నాయక్ భారీ విజయం సాధించారు. షాద్ నగర్ నియోజకవర్గం లోని అత్యంత భారీ మెజార్టీగా నేనవత్ తేజ్య ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం ఎక్కువ ఓట్లతో గెలుపొందారు. నేనావత్ తేజ్య నాయక్ గెలుపు కోసం , కాంగ్రెస్, పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆయన వెంట ఉండి మరి నేనావత్ తేజ్య నాయక్ ను గెలిపించడం ఈ గెలుపులో విశేషం. గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేనావత్ తేజ్య మెజార్టీ విజయం సాధించడంతో సంచలనం కలిగిస్తుంది. మొ%శీ%డోని రాయి తాండ ఎవరు అవునన్నా కాదన్నా నాయకులు పార్టీలకు అతీతంగా బయటికి వచ్చి మరి నేనావత్ తేజ్య నాయక్ ను బలపరిచి మద్దతు తెలియజేసి ఎన్నికల్లో అండగా నిలబడడంతో 15 ఓట్ల భారీ మెజార్టీ లభించింది. మొండో ని రాయి తండ గ్రామంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుగుతున్నాయి..కావున వర్డ్ మెంబెర్స్ కూడ గెలుపు పొదరు నరేష్ నాయక్ బుజ్జి బాయ్ కవిత స్వరూప ఆనంద్ దేశీయ గోపాల్ కోటి బాయి

## ఏకగ్రీవంగా ఎన్నికైన సిపిఐ పార్టీ సర్పంచ్ కొర్స వీరబాబుకు ఘన సన్మానం



**పాల్వంచ, డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):**ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో పాల్వంచ మండలం కొమరం భీమ్ ఆఫీస్ నందు సిపిఐ పార్టీ తరఫున ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికైన కొత్త వీరబాబును సన్మానించడం జరిగింది. పిసా చట్టాలకు అనుగుణంగా పంచాయతీ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చే విధంగా గ్రామ పంచాయతీని అభివృద్ధి పదంలో తీర్చిదిద్దాలని తెలియజేసిన జిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు యువజన నాయకులు అరేం ప్రశాంత్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఏకగ్రీవ సర్పంచ్ సిపిఐ పార్టీ తరపున ఎన్నికైన కొర్స వీరబాబును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆదివాసి సంఘం రాష్ట్ర నాయకులు సోయం సత్యనారాయణ,రూరల్ మండలం అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, తాటి శేషు,కోరేం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టాస్ ద్వారా సర్పంచ్ గా ఎన్నికైన రాజయ్య....



**రాజపేట డిసెంబర్ 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామ సర్పంచ్ పదవి కోసం గురువారంనాడు జరిగిన పోటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వేముల సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఇండ్ల రాజయ్య లకు 148 ఓట్లు సమానంగా రావడంతో ఎన్నికల అధికారులు టాస్ ద్వారా సర్పంచ్ అభ్యర్థిని ప్రకటించారు. ఈ టాస్ లో రాజయ్యను విజయం వరించడంతో ఎన్నికల అధికారులు రాజయ్యను సర్పంచ్ గా ప్రకటించారు....

## ఆందోల్ మండలో ఇండిపెండెంట్గా విజయభేరి మొగుస్తున్న బ్రాహ్మణపల్లి విలేజ్





**అందోల్ మండల్ ప్రతినిధి డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ బ్రాహ్మణపల్లి విలేజ్ మోగిస్తుంది వన్ సైడ్ ఓటింగ్ తో ఇండిపెండెంట్గా నిలబడిన సర్పంచ్ అభ్యర్థి పరసార వైదేయి, వైఫ్ ఆఫ్ నారాయణ బట్ట చారి, మేము వన్ సైడ్ గెలుస్తున్నాం. మా దగ్గర 8 మంది వార్డ్ మెంబర్లు ఉన్నారు వారిని గెలిపించుకుంటాం అధిక మెజార్టీతో మాకు ఎటువంటి ఇబ్బంది లేదు, బెదిరింపులు గాని లేవు ఇప్పుడు ఇండిపెండెంట్గా గెలిచి మేము మంత్రి గౌరవ శ్రీ దామోదర్ దగ్గరకు కూడా పోతాం ఆయన సహకారంతోనే గ్రామ అభివృద్ధి చేసుకుంటాం ఈ మూడేళ్లు ఆయన సహకారం కచ్చితంగా మా మీద ఉంటుంది. మేము మా పెద్దల నుండి కూడా ఆయన మాకు మంచి సన్నిహితంగా ఉంటాడు ఏది అడిగిన ఇచ్చిండు ఇప్పటికీ కూడా కచ్చితంగా ఇస్తాడు. కాబట్టి వన్ సైడ్ ఓట్లతో భారీ మెజార్టీతో ఉంగరం గుర్తును గెలిపించుకుంటాం మా గ్రామాభివృద్ధిని మెరుగుపరచుకుంటాం అని గ్రామ పెద్దలు తదితరులు తెలియపరిచారు.

## సుదర్శన్ రెడ్డిని కలిసిన యాల్ల సాయి రెడ్డి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో యాల్ల సాయి రెడ్డి మిర్ధపల్లి సర్పంచిగా ఏకగ్రీవమయ్యాక తొలిసారి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి యాల్ల సాయి రెడ్డికి అభినందనలు తెలిపారు. వార్డు సభ్యులు సైతం ఏకగ్రీవం కావడం హర్షించ తగ్గ విషయమని అన్నారు, అదేవిధంగా గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## కంటి గడ్డ సర్పంచ్ గా బోరిలాల్ నాయక్ ఎన్నిక



**ఆలేరు డిసెంబర్ 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కందిగడ్డ తండా గ్రామ పంచాయతీకి మొదటి విడత జరిగిన ఎన్నికలలో గ్రామ సర్పంచిగా మాలోతు బోరిలాల్ నాయక్ 14 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉండగా బోరిలాల్ కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలోకి దిగి సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు....

## తిరుమలకు పాదయాత్రగా బయలుదేరిన గోవింద స్వాములు

పాదయాత్ర ప్రారంభించిన ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు




**సూర్యాపేట, డిసెంబర్ 11,(అఖండ బూమి న్యూస్):** జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో గోవింద మాల దీక్షను స్వీకరించిన గోవింద స్వాములు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థమై తిరుమలకు గురువారం ఉదయం 10:30 గంటలకు పాదయాత్రగా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి పాదయాత్రగా బయలుదేరి పట్టణ పురవీధులలో గోవింద నామస్మరణ చేస్తూ పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాను చక్రవర్తుల వేణుగోపాలచార్యులు పాదయాత్రను ప్రారంభిస్తూ వీరి పాదయాత్ర విజయవంతం కావాలని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య అనుగ్రహం భక్తులందరికీ అందాలని స్వామివారిని ప్రార్థిస్తూ ప్రతి సంవత్సరం సూర్యాపేట నుండి పాదయాత్రగా భక్తులు వెళ్లడం అభినందనీయమని అన్నారు ఈ సందర్భంగా గోవింద మాల భక్తబృందం నిర్వాహకులు వారిని సూర్యాపేట పొలిమేర వరకు గోవింద నామస్మరణలు స్వామి వారి కీర్తనలు పాడుతూ సాగనంపారు. తిరుమలకు పాదయాత్రగా బయలుదేరిన వారు మట్టా రమేష్ స్వామి, ఆవుల యాదగిరి స్వామి బాత్క ఈశ్వర్ స్వామి తదితరులు బయలుదేరగా ఈ యాత్రలో పాల్గొన్న గోవింద స్వాములు అందరికీ శివరాత్రి శ్రీను గోవిందస్వామి భిక్ష ఏర్పాటు చేశారు.

## గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారు



**సూర్యాపేట, డిసెంబర్ 11,(అఖండ బూమి న్యూస్):** గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వల్లభాపురం సర్పంచ్ అభ్యర్థి బాణోతు వెంకటి ను ప్రజలంతా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఈ కార్యక్రమంలో చివ్వేంల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్ గారు, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, పిసిసి అధికార తినిధి మాజీ సర్పంచ్ ధారవత్ పద్మ, గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మొగదాల లక్ష్మణ్ గౌడ్, జీడిమెట్ల లక్ష్మయ్య, ధర్మయ్య,చెవుల ప్రకాష్, మొగదాల నాగరాజు, నాగార్జున,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం

పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం



**సూర్యాపేట, డిసెంబర్ 11,(అఖండ బూమి న్యూస్):** అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో డాక్టర్ ఊర రామ్మూర్తి, గాయత్రి పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమలతో దీక్ష చేస్తారు అని అన్నారు. ఉదయాస్తమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారు అని తెలిపారు.స్వాములకు అన్నదానం పుణ్యకార్యం అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని మా పెళ్లి రోజు సందర్భంగా స్వాములకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు. ఆధ్యాత్మిక హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు అని ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు అని ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట ఎమ్మెల్యే తండ్రి గెలుపు



**సూర్యాపేట, డిసెంబర్ 11,(అఖండ బూమి న్యూస్):** నాగారం సర్పంచ్గా సూర్యాపేట ఎమ్మెల్యే తండ్రి గెలుపు నాగారం సర్పంచిగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి తండ్రి గుంటకండ్ల రామచంద్రారెడ్డి విజయం సాధించారు. 95 ఏళ్లలో కూడా సర్పంచ్గా పోటీ చేసి రామచంద్రా రెడ్డి గెలవడం విశేషం. 10 వార్డులకు 10 వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసింది. రామచంద్రారెడ్డి తన సమీప అభ్యర్థి వెంకటబిక్షంపై గెలుపొందారు.

# ఆర్థిక సహాయం అందజేత

– కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ



**భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్ 11(అఖండ భూమి న్యూస్):** కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరి నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు కొప్పుల రమేష్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. అనివార్య కారణాల వల్ల అప్పట్లో అందుబాటులో లేకపోయిన రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ గురువారం రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఎడవల్లి కృష్ణ రమేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరాన్ని గుర్తించి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబసభ్యులు ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ ఓబీసీ అధ్యక్షుడు ఫారెస్ట్ చారి, కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, అలాగే స్థానికులు పాల్గొన్నారు.

# సర్పంచుగా ఎన్నికైన జర్నలిస్ట్....



**ఆలేరు డిసెంబర్ 11. (అఖండభూమిని న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు సర్పంచ్ స్థానానికి టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన టీవీ పై జర్నలిస్ట్ జూకంటి అనిల్ విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ఆశలను నిజం చేసేందుకు శక్తివంతన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టు అనిల్ విజయం సాధించడం పై పలువురు జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి....

## జీతాలు విడుదల చేయాలని మున్సిపల్ కార్మికులు ధర్నా



**రాజమహేంద్రవరం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగంలో ఆప్కాస్ కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు మంజూరు కాలేదని ఈ పండగ సమయంలో జీతాలు మంజూరు కాకపోతే కార్మికులు ఆర్థిక మానసిక ఆవేదన చెందుతున్నారని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు తెలిపారు గురువారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులను కలిసి కార్మికులకు జీతాలు వెంటనే మంజూరు చేయాలని వారు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఆనాడు సమ్మె కాలంలో ప్రతి పండక్కి బోనస్ ఇస్తామని చెప్పారని గత రెండు సంవత్సరాలుగా బోనస్ మంజూరు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు బ్యాంకు ఖాతాలు మారుస్తే జీతాలు పడవని మేమందరం చెప్పిన వినలేదని ఇప్పుడు యాక్సిస్ బ్యాంక్ కు మారడం వల్ల జీతాలు పెండింగ్లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు అధికారులను కలిసిన వారిలో మున్సిపల్ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు రెడ్డి రమణ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు తెనాలి దుర్గమ్మ ఆఫీస్ బేరర్స్ కాకి శారద. బంగారు గిరి.గూడపు గిరి పోలమ్మ.బాలు.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# దోర్నాలలో ఎరిక్షన్ బాబు కి పాలాభిషేకం

దోర్నాల బస్టాండ్ అధికారిక ప్రకటన చేసినందుకు ఎరిక్షన్ బాబు కి పాలాభిషేకం చేసిన కూటమి నాయకులు

ఫేక్ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాటలకు చెంపపట్టు అధికారిక ఉత్తర్వులు



**యర్రగొండపాలెం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో గురువారం దోర్నాలలో మండలం రాష్ట్ర నలుమూలల నుండి శ్రీశైలం వెళ్లే భక్తులకు ప్రధాన బస్టాండ్ గా ఉన్న దోర్నాల బస్టాండ్ నేటికీ లేకపోవడం, స్థలం వివాదాల్లో ఉండటం వంటి సమస్యలను అధిగమించి కలెక్టర్ చే అధికారికంగా బస్టాండ్ కు స్థలం కేటాయించినట్లు కలెక్టర్ ప్రకటన చేయడంతో దోర్నాల కూటమి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రుల వల్ల కాని పని ఎరిక్షన్ బాబు చేసి చూపించారని కొనియాడారు. దోర్నాల బస్టాండ్ ను కూటమి నాయకులు కబ్జా చేస్తున్నారంటూ ఫేక్ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అసత్య ఆరోపణలకు ఇది చెంపపట్టు అని కూటమి నాయకులు తెలిపారు.. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మండలి వెంకట కృష్ణారావు తెలుగు అధికార భాషా సంఘం నూతన అధ్యక్షులు పి. త్రివిక్రమరావుకు శుభాకాంక్షలు తెలిపిన సాహితీవేత్త గొట్టిముక్కుల నాసరయ్య



**త్రిపురాంతకం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలానికి చెందిన స్థానిక కవి, రచయిత, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య గురువారం విజయవాడలోని పున్నమి ఘాట్ నందు హరిత బెర్మ్ పార్కు నందు మండలి వెంకట కృష్ణారావు తెలుగు అధికార భాషా సంఘం నూతన అధ్యక్షులుగా పదవీ భాధ్యతలు స్వీకరించిన పి. త్రివిక్రమరావుకు శుభాకాంక్షలు తెలిపారు, తెలుగుభాషాకు పరిరక్షణ, తెలుగుభాషాకు పూర్వ వైభవం తీసుకురావాలని, ప్రాధమిక పాఠశాల స్థాయి నుండి డిగ్రీ, పీజీ స్థాయిలో కూడా ఖచ్చితంగా తెలుగు భోదించేలా చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన కందుల దుర్గేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటో గ్రఫీ శాఖమాత్యులు కలిసి అభినందనలు తెలిపారు.

## ఎఫ్ ఎల్ ఎన్ 75 రోజుల ప్రణాలిక ఖచ్చితంగా అమలు చెయ్యాలి

యంఇఓ లు ఆంజనేయులు, మల్లు నాయక్



**యర్రగొండపాలెం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** వై పాలెం ప్రధానోపాధ్యాయుల సమావేశంలో యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ పై అందరికీ అవగాహన వుండాలనీ ఈ నెల 8 నుండీ మార్చి వరకు 75 రోజుల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలనీ వాటిని రికార్డు ద్వారా నమోదు చేయాలన్నారు. ఇప్పటికే సి ఆర్ యం టీ , డైట్ విద్యార్థుల ద్వారా బేస్ లైన్ టెస్ట్ నిర్వహించారనీ 1) స్కై 2)మౌంటైన్ 3) స్ట్రీమ్ అనిమూడు గ్రూపు లు గా నిర్ణయించారనీ వారి స్థాయి ఆధారంగా బోధన జరుపాలన్నారు. పాఠశాలల కు యివ్వబడిన టరల్ , యఫ్ యల్ యన్ %డ% జాదు పిటారా మెటీరియల్ ఉపయోగించి చక్కగా బోధించాలనీ, ఎఫ్ ఎల్ ఎన్ గురించి ఎవిడెన్స్ (ఆధారాలు ) తప్పక వుండాలనీ 75 రోజుల కార్యక్రమం ప్రణాళిక ప్రదర్శించాలనీ బేస్ లైన్ పరీక్షలతో పాటు మిడ్ లైన్ మరియు ఎండ్ లైన్ పరీక్షలు వుంటాయనీ అధికారుల పర్యవేక్షణ వుంటుందన్నారు. దీనిపై మండల, జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉంటుంది అని తెలిపారు. యం ఈ ఓ మల్లు నాయక్ మాట్లాడుతూ ప్రైమరీ లో యఫ్ యల్ యన్ , హై స్కూల్ లో 100 రోజుల ప్రణాలిక ఖచ్చితంగా అమలు చెయ్యాలి ఎప్పటికప్పుడు టెస్టులు పెట్టి మార్క్స్ నమోదు చెయ్యాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ ప్రధానోపాధ్యాయులు,సి ఆర్ మ్ టి యస్ పాల్గొన్నారు.

# నిబంధనలకులోబడి నిర్మాణాలు జరగాలి

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచన

బిపిఎస్‌పై టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష



**రాజమహేంద్రవరం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నగరంలో నిబంధనలకు లోబడి నిర్మాణాలు జరగాలని, అలా కానీ యెడల చట్టపరమై చర్యలు తీసుకోవాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. ఈ మేరకు తిలక్ రోడ్డుని తన కార్యాలయంలో నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులతో బిపిఎస్‌పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎమ్మెల్యే దృష్టికి పలు అంశాలను తీసుకువచ్చారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము 01-01-1985 నుండి 31-08-2025 మధ్య కాలములో అనధికారికంగా మరియు అనుమతికి మించి నిర్మించిన భవనములను బిపిఎస్ ద్వారా క్రమబద్ధీకరించుటకు ఉత్తర్వులు జారీ చేసియడం జరిగిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మాస్టరు ప్లాను నిబంధనలకు వ్యతిరేకముగా నిర్మించిన కట్టడాలు, జి.ఒ నందు అభ్యంతరములు తెలియజేసిన కట్టడములు క్రమ బద్ధీకరణ చేయబడవని, 50 చదరపు మీటర వరకు ఉన్న స్థలంలో క్రింది మరియు మొదటి అంతస్థువరకు గల ఆర్.సి.సి. భవనములు, పెంకిటిళ్ళు, ఏ.సి. షీటు షెడ్లు, పూరి గుడిసెలు మొదలగు నివాస యోగ్యమైన వాటికి సదరు క్రమబద్ధీకరణ నుండి మినహాయించడ జరిగిందని, ఒకవేళ క్రమబద్ధీకరణకు ముందుకు వచ్చినచో నిర్ణీత రుసుము చెల్లించి ఆన్లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అయితే కొన్నింటికి నిరంతర తప్పుగా భావించి చట్టప్రకారము పెనాల్టీ వసూలు చేయబడుతుందని, క్రమబద్ధీకరణ (బి.పి.ఎస్.) లేని కట్టడములకు తదుపరి ఏవిధమైన నిర్మాణములు చేసుకొనవలెనన్న అనుమతి మంజూరు చేయబడదని, కట్టడాలకు సంబంధించిన బిల్డర్లను మరియు డెవలపర్లను బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని టౌన్ ప్లానింగ్ అధికారులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పందిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి కట్టడాలు చేసిన అనధికార కట్టడాలు చేసిన తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు

# మండల నోడల్ టీచర్ శ్రీకాంత్ సేవలు మరువలేనివి



యంఇఓ ఆంజనేయులు , మల్లు నాయక్

**యర్రగొండపాలెం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం లోని యంపీ పీ యస్ పెద్ద బోయలపల్లి పాఠశాలలో పనిచేస్తూ మండల నోడల్ టీచర్ గా విధులు నిర్వహించి బదిలీ పై తర్లుపాడు మండలం వెళ్లిన మేకల శ్రీకాంత్ ని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సన్మానించటం జరిగింది. యంఇఓ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా పాఠశాలలో చక్కని బోధనతో విద్యార్థుల అభిమానం చూరగొన్నారనీ , అలాగే మండల విద్యాశాఖ కార్యాలయంలో కూడా చక్కని పని విధానాలతో అందరి అభిమానం చూరగొన్నారనీ , సమయంతో పనిలేకుండా జిల్లా కార్యాలయం నుండి వచ్చే సమాచారానికి నిరంతరం ప్రతి స్పందిస్తూ మండలానికి మంచి పేరు తెచ్చారన్నారు. నిరంతరం ఏదో ఒక సమాచారం అడుగుతుంటారనీ , ఉపాధ్యాయులకు సమాచారం అందిస్తూ , సి ఆర్ యం టీలు , ఉపాధ్యాయులతో అనుసంధానంతో సమాచారం పంపిస్తూ మా యం ఇ ఓ లకు సమస్యలు లేకుండా చక్కని కృషి చేశారన్నారు.అకడమిక్ విషయాలు , మార్క్స్ అప్ లోడ్ , యూ డైస్ , విద్యార్థుల ఉపాధ్యాయులు ఆన్ లైన్ హాజరూ ,మధ్యాహ్నం భోజన పథకం , తదితర విషయాలలో నిరంతరం మానిటరింగ్ లోఉపాధ్యాయులకు సహాయకారిగా చక్కని పనితీరు కనబరిచారనీ ఆయన సేవలు కొనియాడారు.

**యంఇఓ 2 మల్లు నాయక్ మాట్లాడుతూ**

ఉపాధ్యాయులు గానే గాక యంఇఓ కార్యాలయంలో రెండు విధానాలుగా చక్కని భాగస్వామ్యం తో పనిచేశారన్నారు.నేటికాలంలో అన్నీ ఆన్ లైన్ ద్వారా జరుపబడుతున్నవనీ వాటిని నిరంతరం ఎటువంటి సమస్యలు లేకుండా తన సూచనలు , సలహాలతో మండలానికి మంచి పేరు తీసుకుని వచ్చారనీ శ్రీకాంత్ ను అభినందించారు.సన్మాన గ్రహీత శ్రీకాంత్ మాట్లాడుతూ మనకు అప్ప చెప్పిన పని చేయటమే ముఖ్యమనీ యంఇఓ లు , ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు కార్యాలయ సిబ్బంది సిఆర్ యంటీ లు చక్కని సహకారం అందించారన్నారు.యంఇఓ లతో పాటు ప్రధానోపాధ్యాయులు. విద్యాశాఖ సిబ్బంది సి ఆర్ యం టీ లు కోటేశ్వరరావు , మూర్తి , దుర్గా , శ్రీను , ఎల్లయ్య హనుమా నాయక్ లు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొని శాలువా , దండ , మెమెంటో లతో సన్మానించి సేవలు కొనియాడారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో ప్రజలు భాగస్వామ్యులు అవుతున్నారు

కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ ఇప్పటి వరకు 40 వేలు మరొక రెండు రోజులలో 50 వేలకు చేరిక ...

కరోనా సమయంలో వేలకు వేల ప్రజల ప్రాణాలు పోతుంటే ఆ బాధ లో నుండి అప్పటి ముఖ్యమంత్ర జగన్ కు పుట్టిన ఆలోచనే ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం...







**రాజమహేంద్రవరం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా ఈ రోజు కోటి సంతకాల సేకరణ చరమాంకం చేరుకున్న నేపథ్యంలో రాజమండ్రి సిటీ నియోజకవర్గం నుండి సుమారు 40 వేల సంతకాల పత్రాలను జిల్లా పార్టీ కార్యాలయం నకు పంపిన జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ కరోనా సమయంలో వేలకువేలు ప్రజల ప్రాణాలు సరి అయిన వైద్య సేవలు లేక గాలిలో కలిసిపోతుంటే అప్పుడు జగనన్న కు పుట్టిన ఆలోచనే రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం ఇప్పటికే 5 కాలేజీలు రెండవ సంవత్సరం నడుస్తున్నాయి.. ప్రజా సంక్షేమ వ్యతిరేకి నారా చంద్రబాబు నాయుడు గారికి పుట్టిన దుర్మార్గపు ఆలోచన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ దీని ద్వారా తన మనుషులకు వేల కోట్లు ధనార్జన కోసం ఈ దుర్మార్గపు ఆలోచనకు శ్రీకారం చుట్టారు... దీనిని జగనన్న పార్టీ వ్యతిరేకిస్తూ గత కొన్ని రోజులుగా రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రమంతటా చేస్తుంటే ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తూ వారే స్వచ్ఛందంగా వచ్చి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నారు... ఈ నెల 16 వ తారీఖున రాష్ట్ర గవర్నర్ గారిని కలసి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపాలని కోరనున్న జగన్ పార్టీ మరియు విద్యార్థులు ప్రజలు.. ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ శ్రేణులు రాష్ట్రమంతటా ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసి అవసరమైతే ఈ విషయంలో హై కోర్టు లేదా సుప్రీమ్ కోర్టు కన్నా వెళ్లి విద్యార్థుల ఆశలను ప్రజల శ్రేయస్సు కోసం పోరాడతామని ఈ సందర్భముగా భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళలు, శ్రేయోభిలాషులు, ప్రజలు పాల్గొన్నారు...

# కార్యనిర్వహణాధికారివారి కార్యాలయం శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం

శ్రీశైల దేవస్థానంలోదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



**శ్రీశైలం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణంకోసం దేవస్థానం ఈఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలనునిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా సర్కారీసేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడుప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





**పుల్లల చెరువు డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల కేంద్రంలో గురువారం పాస్టర్స్ ఫెయిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ రావూరి ఆనందరావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాస్టర్ నందిగం ఫ్రాంక్లిన్ ఎఫ్రాయిమ్ హాజరై ప్రత్యేక ప్రసంగం అందించారు. క్రిస్మస్ ఆవిర్భావం, యేసు క్రీస్తు జనన మహిమ, ఆయన ప్రేమ సందేశం మరియు మానవతా విలువలను ఆయన సందేశాత్మకంగా వివరించారు. యేసు జననం ప్రపంచానికి శాంతి, ప్రేమ, సేవ అనే మౌలిక విలువలను అందించిందని, క్రిస్మస్ పండుగ అసలు భావం ప్రేమ, క్షమ, భరోసా, సమానత్వమని ఆయన స్పష్టం చేశారు.పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించిన పాస్టర్ల సేవలను ప్రశంసించారు.మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ మోసగాడు అరెస్ట్

ముద్దాయిపై చీటింగ్, ట్యాంపరింగ్, ఫోర్జరీ కేసులు నమోదు

సి ఐ కె. అజెయ్ కుమార్, యస్ ఐ పి. చౌడయ్య





**యర్రగొండపాలెం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు గురువారం యర్రగొండపాలెం ఎస్సై తన సిబ్బందితో స్పెషల్ సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్ మిల్లంపల్లి టోల్ ప్లాజా వద్ద నిర్వహించారు. మార్కాపురంకి చెందిన షేక్ మున్వర్ తండ్రి జానీ వయసు 35 ఇతను గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబు డ్రైవర్ పనిచేశాడు ఆ ధీమాతో ఏపీ 07 డిజెడ్ 1807 అను నంబర్ గల టాటా ఇతియోస్ కారు అద్దానికి గడువు తీరిన ఎమ్మెల్యే స్టిక్కర్ వేసుకొని ఆ స్టిక్కర్ పై వినుకొండ ఎమ్మెల్యే పేరు మీద నకిలీ స్టిక్కర్ను తయారుచేసి కారు అద్దం మీద వేసుకొని దర్జాగా ఫారెస్ట్ చెక్ పోస్ట్ ల వద్ద,టోల్ గేట్ల వద్ద చలానా కట్టకుండా నన్ను ఎవరు ఆపేది నన్ను ఎవరు అడిగేది అంటూ యర్రగొండపాలెం పోలీసుల చేతిలో పట్టుబడ్డాడు ఈ విషయాన్ని సీఐ కె అజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ముద్దాయిపై చీటింగ్, ట్యాంపరింగ్, ఫోర్జరీ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ముద్దాయిని కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ యర్రగొండపాలెం సర్కిల్ పరిధిలో పోలీస్, ప్రెస్, ఎమ్మెల్యే,జడ్జి లంటూ సంబంధం లేని వ్యక్తులు వాహనాలపై స్టిక్కర్లేసుకొని తిరగటం చట్టవేత్త నేరమని అలా చేసిన వారిపై చట్టపరమైన కేసు నమోదు చేసి కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పీ చౌడయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడేరులోమెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

కొయ్యూరు ఎంపీపీ" బడుగు రమేష్"

**డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రమైన పాడేరులో భారీ ర్యాలీ ఈ నెల 17న నిర్వహించినట్లు ఎంపీపీ బడుగు రమేష్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సూది దూది లేకుండా చేయడమే కాకుండా రోడ్లపై 104, 108 అంబులెన్సులు కనిపించకుండా కూటమి ప్రభుత్వం చేసిందని దీనికి కారణం బకాయిలతో ఆరోగ్య శ్రీ పథకాన్ని చేసి ఆరోగ్య రంగం సర్వ నాశనం అయ్యేలా చేశారని దిగబెట్టారు. కూటమి పాలన వైఫై యానికి ఇంతకన్నా వేరే సాక్ష్యం అవసరం లేదని స్పష్టం చేశారు. కోటి సంతకాల సేకరణ మహా యజ్ఞానికి విశేష స్పందన రావడమే కాకుండా వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇచ్చి 175 నియోజకవర్గాల పరిధిలో కోటికి పైగా సంతకాలు సేకరించి సంతకాల ప్రజలను డిజిట లైజ్ చేసి గవర్నర్కు ఈనెల 18న మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అందజేస్తారని తెలియజేశారు. మెడికే కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వానికి ప్రార్ధించిన మెమోలే ఈ కోటి సంతకాలని ప్రజల నిర్ణయాలను గౌరవించకుండా నియంతల ముందుకు వెళితే ఈ కూటమి ప్రభుత్వం పతనం కావడం ఖాయమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు మెడికల్ కాలేజ్ ఎలా ప్రైవేట్ కరుణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుండా మూర?ంగా వ్యవహరిస్తే ఆ



నిర్ణయమే ఈ ప్రభుత్వానికి మరణ శాసనంగా మారుతుంది అన్నారు. మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ రెండు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో వైఎస్ఆర్సిపి నిర్వహించిన ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని యువత ఉద్యోగులు మేధావులు వివిధ రంగాల నిపుణులు స్వచ్ఛందంగా తరలివచ్చి కోటి సంతకాల సేకరణలో భాగస్వాములు అయ్యారన్నారు పరిరక్షణ గేయంగా వైఎస్ఆర్సిపి అలుపెరగని పోరాటాలు చేస్తుందని తెలిపారు. రెడ్ బుక్కు రాజ్యాంగం పేరుతో వైఎస్ఆర్సిపిని లేకుండా చేయాలన్న కూటమి కొత్రలను అధిగమిస్తూ యువత ఉద్యోగులు మహిళలు కార్మికుల పక్షాన పోరాడుతున్నామని తెలిపారు. ఏ వర్గానికి ఆపద వచ్చిన వారి పక్షాన నిలబడి వైఎస్ఆర్సి గల మెత్తుతుందన్నారు అన్నారు. ఆయా వర్గాల సమస్యలను పరిష్కరించే దిశగా ఏడాదిన్నరగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై నినదీస్తూనే ఉన్నా మనీ అందులో భాగంగానే మెడికల్ కాలేజీల ప్రైవేటు కారణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణలో వైఎస్ఆర్సిపి ఒక పెద్ద ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించిందని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ మెడికల్ కళాశాలను కాపాడుకునేందుకు వైఎస్ఆర్సిపి తలపెట్టిన ఉద్యమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని అన్నారు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఈ పిలుపుమేరకు ప్రజలు భారీగా తరలివచ్చి సంతకాలతో మద్దతు పలికారని గుర్తు చేశారు చంద్రబాబు తీసుకున్న ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోటి మందికి పైగా ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సంతకాలు చేశారని తెలిపారు. కావున ఈనెల 15న పాడేరు జిల్లా కేంద్రంలో చేపట్టి భారీ ర్యాలీకి ప్రజలు వైఎస్సార్సిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలి



**జి. మాడుగుల డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అంగన్వాడీల ద్వారా గర్భిణులు,బాలింతలకు పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలని ఎంపీపీ అప్పలరాజు తెలిపారు. జి.మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సీడీపీవో కె.బి.చంద్రమణి దేవి, ఎంపీపీ అప్పలరాజు, తహసీల్దార్ రాజ్ కుమార్ అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లు అందజేయడంతో పాటు, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చిన కార్యకర్తలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు గిరిజన ప్రాంతాల్లో పిల్లల పోషణ, ఆరోగ్యం, విద్య కు కేంద్ర బిందువులుగా పనిచేస్తున్నాయని చెప్పారు. గర్భిణులు, బాలింతలకు సరైన సమయానికి పోషకాహారం (%ు=%), ఆరోగ్యపరీక్షలు, ఇనుము పొట్టాశయం మాత్రలు, బరువుల కొలతలు వంటి సేవలను నిరంతరం అందించాలని సూచించారు. చిన్న పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి అంగన్వాడీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అందుకు ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న మొబైల్ ఫోన్ల ద్వారా గర్భిణుల వివరాలు, పిల్లల బరువు, ఎత్తు, పోషణ స్థాయి, %ు=% పంపిణీ వివరాలు, తల్లీబిడ్డల వైద్యపరీక్షలు అన్నీ ఆన్లైన్లోనే నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ నమోదు వల్ల పారదర్శకత పెరుగుతుందనీ అన్నారు. ప్రతి లబ్ధిదారుని పర్యవేక్షించడం సులభం అవుతుంది" అని చెప్పారు. ప్రతి గ్రామంలో 0%-%6 ఏళ్ల పిల్లల జాబితాను అప్డేట్ చేయాలనీ, పోషకాహారాన్ని సమయానికి పంపిణీ చేసి ఆన్లైన్లో వెంటనే నమోదు చేయాలనీ, గర్భిణులు, బాలింతలకు చెకప్లు, ఆరోగ్య సూచనలు ఇవ్వాలనీ, పిల్లలకు ప్రీ-స్కూల్ విద్య, ఆటలు, శారీరక, మానసికాభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వెయ్యి రోజుల పోషణ పథకం, బాలల రక్షణ మార్గదర్శకాలు పై అవగాహన కల్పించాలనీ, ఇంటింటికి వెళ్లి తల్లులకు పోషణ%-%స్వచ్ఛత%-%వాక్సినేషన్ పై సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరి డెల్టా ప్రాంతంలో రోడ్లు, వంతెనలు అభివృద్ధికి చర్యలు తీసుకోండి : ఎంపీ హరీష్ బాలయోగి

**డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని గోదావరి డెల్టా ప్రాంతంలో కీలక రహదారులు, వంతెనలు అభివృద్ధి చేయాలని లోకసభలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కోరారు. అమలాపురం పార్లమెంట్ పరిధిలోని అనేక గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయని, తీర ప్రాంతాలు కూడా ఉన్నాయని వీటిలో మత్స్యకారులు అధికంగా ఉన్నారని తెలిపారు. ఈ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు చిన్న చిన్న రహదారులు, ఇరుకైన వంతెనలే ఆధారమని చెప్పారు. అయితే ప్రస్తుత రవాణా అవసరాలకు మరియు విపత్తు సమయంలో సహాయక చర్యల అవసరాలకు ప్రస్తుతం ఉన్న చిన్న రహదారుల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. తీర ప్రాంతాల్లో తరచూ సంభవించే తుఫానులు, వరదలు సమయంలో ఈ రహదారులే కీలకమని వివరించారు. ప్రస్తుతం ఉన్న ఇరుకు వంతెనలు, రోడ్లు లోనే ట్రాఫిక్ మరియు అత్యవసర వాహనాల రాకపోకలు



ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా ప్రమాద ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అంబులెన్స్ లు రాకపోకలకు, సహాయ బృందాల సామాగ్రి తరలించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. జిల్లాలో ప్రస్తుతం అత్యవసరంగా కాట్రేనికోన మండలంలోని పల్లం గ్రామాన్ని ప్రధాన భూభాగంతో కలిపే నీళ్లరేవు వంతెన మరియు రహదారి, అలాగే ఐ పోలవరం మండలం జి మూలపొలం-పల్లంకుర్రు గ్రామాల మధ్య వంతెన మరియు రహదారి, గుత్తెనదీవి, గోగుల్లంక గ్రామాలను కలిపే వంతెన, రహదారి నిర్మాణం, అదేవిధంగా ఐ పోలవరం లో ఉన్న పి ఐ పి కాలువ గట్టు రోడ్డు నిర్మాణం చేసేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ గ్రామాల్లో నివాసాలు ఉంటున్న ప్రజల భద్రతకు మరియు రాకపోకలకు కీలకమైనవని ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన కింద ఈ వంతెనలు, రహదారులు బలోపేతం చేసి స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

# పెద్దనాపల్లిలో గౌరి దేవి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ,గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర







**ఏలేశ్వరం, డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ఆంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ గౌరీ దేవి అమ్మవారి ఉత్సవాల్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా,రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర మరియు డైరెక్టర్లు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి కమిటీ సభ్యులు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ 78 ఏళ్లుగా నిర్వహిస్తున్న గౌరీదేవి జాతర మహోత్సవాలు నిజంగా గొప్ప సంప్రదాయమన్నారు.60 రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని ,అమ్మవారి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు.గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర మాట్లాడుతూ గౌరీ దేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై






ఉండాలని,ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న గౌరీ యూత్ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాష్,ఎంపీటీసీ బుద్ధ సత్యవతి ఈశ్వరరావు,యువ నాయకులు బుద్ధ కృష్ణబాబు,వేగి వీర ప్రభాకర్,కమిటీ సభ్యులు వేగి నగేష్,బుద్ధ ఈశ్వరరావు,కోడెల శివన్నారాయణ,మండల టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,బస్సా ప్రసాద్,మైరాల కనకారావు,సూతి వీరప్రభాకర్,గవర కార్పొరేషన్ డైరెక్టర్లు వేగి పరమేష్,మళ్ళ గణేష్,ఆళ్ల మంగరాజు,భీమరశెట్టి శ్రీనివాస్, మళ్ళ రవి కుమార్ మరియు విల్లూరి హరికృష్ణ మరియు రాష్ట్ర బీసీ గవర సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాపేటి సంతోష్ తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు కె.రాజా



**త్రిపురాంతకం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశనుసారం ఇంటర్నల్ స్క్వాడ్ అయిన గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె. రాజా ఎరువులు దుకాణాలని ఆకస్మిక తనిఖీ చేశారు ఆకస్మిక తనిఖీ చేసి వివిధ రకాలైన ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేశారు లైసెన్స్ కి ఫామ్ ఓ పొందు పరచకపోవడం వల్ల ఈ అమ్మకాలు నిలుపుదల చేసినట్లు తెలిపారు. నిలుపుదల చేసిన ఎరువుల పరిమాణం దాదాపు 27.825 టన్నులు ఉంటుందని వాటి విలువ 4,87,003- ఉంటుందని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ఎమ్మార్పీకి మించి ఎరువులు విక్రయించినట్లయితే దుకాణదారులకి చర్యలు తప్పవని హెచ్చరించారు, మండల వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎరువులు కొన్న ప్రతి రైతుకు విధిగా రైతులకు బిల్ ఇవ్వవలసిందిగా సూచించారు అదేవిధంగా ప్రతి రైతు తప్పనిసరిగా ఎరువులు కొనుగోలు చేసిన తర్వాత బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.



# సీఎం చంద్రబాబు ని కలిసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

**(వెలగపూడి) శ్రీశైలం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ఎమ్మెల్యే వెలగపూడి సచివాలయం నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని నేడు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా కలిసి నియోజకవర్గంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు. అలాగే శ్రీశైలం, మహానంది దేవస్థానాల అభివృద్ధి, సాగునీటి పథకాలకు నిధుల మంజూరుతో పాటు నియోజకవర్గంలో 100శాతం అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, త్రాగునీటి కుళాయి



సౌకర్యం కల్పించేందుకు కృషి చేయాలని వినతి పత్రం వారికిసమర్పించారు . స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధికి మరింత తోడ్పాటును అందిస్తానని, పెండింగ్ లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేసి త్వరిత గతిన పూర్తి చేసేందుకు హామీ ఇచ్చారు. అని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు

## నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళా

సద్వినియోగం చేసుకోండి. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**ఆత్మకూరు డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో మరియు ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సహకారంతో ఈ నెల 12వ తేదీన ఆత్మకూరు లోని శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జాబ్ మేళ నిర్వహించనున్నారు.10 కంపెనీలతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. దాదాపు 800 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం.

**అర్హతలు:** 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, బీటెక్, పి. జి చదివిన నిరుద్యోగుల ఒక శుభవార్త అని చెప్పవచ్చు 12 /12 /25 అనగా శుక్రవారం,శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల, నందుఆత్మకూరు. ఆత్మకూరు పట్టణంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ యువకులు ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నిరుద్యోగ యువతీ యువకులకు ఆయన సూచించారు

**రిజిస్ట్రేషన్:** ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ %ఖుఆజూబఅఖుఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్లో ముందస్తుగా నమోదు చేసుకోండి.

**మరిన్ని వివరాలకు :** 76739 02328, 9154830286 లను సంప్రదించండి.

## తమిళ కవిత్వానికి మార్గదర్శకుడు సుబ్రమణ్య భారతియార్ 143 వ జయంతి.

**యానం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** సుబ్రమణ్య భారతియార్ 143 వ జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్, ఎస్పీ-వరదరాజన్, ఎస్పైలు-పునీత్ రాజ్, కవల రమణమూర్తి,



ఉపాధ్యాయులు హంసాని రామ లక్ష్మణుడు,మట్టపర్తి శ్రీను,కొల్లు ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రామలక్ష్మణుడు మాట్లాడుతూ సుబ్రమణ్య భారతియార్ మద్రాసు తిరునెల్వేలి జిల్లాలోని ఎట్టయపురంలో డిసెంబర్ 11-1882లో చిన్నస్వామి అయ్యర్ లక్ష్మీ అమ్మాళ్ దంపతులకు జన్మించారని, భారతీయార్ రచయిత-కవి- స్వరకర్త-పాత్రికేయుడు, ఉపాధ్యాయుడు, భారతస్వాతంత్ర్య కార్యకర్త-సామాజిక సంస్కర్త- బహుభాషావేత్త ఆధునిక తమిళ కవిత్వానికి మార్గదర్శకుడు, ఆయన కవిత్వానికి భారతి అనేబిరుదు పొందారని,ఆయన భారతి లేదా భారతియార్ అనే బిరుదుతో మరియు మహాకవిభారతి మరో బిరుదుతో కూడా ప్రసిద్ధి చెందారని,ఆయన రచనలలో భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో స్వరపరిచిన దేశభక్తి గీతాలు ఉన్నాయని, ఆయన మహిళల విముక్తి కోసం-బాల్య వివాహాలకు వ్యతిరేకంగా,కుల వ్యవస్థను వ్యతిరేకించారని ఈ సందర్భంగా రామలక్ష్మణుడు తెలిపారు.

## పెద్దిపాలెం గ్రామంలో అగ్ని ప్రమాదం బాధితులకు వైసీపీ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు పరామర్శ

బాధిత కుటుంబాలకు.రూ 35 వేల ఆర్థిక సహాయం అందించిన మురళీకృష్ణంరాజు






**ప్రత్తిపాడు డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కుటుంబాలను ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు , నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణం రాజు



పరామర్శించారు. స్థానిక నాయకులు సమక్షంలో అగ్ని ప్రమాదంలో, సర్వం కోల్పోయిన రాళ్ళ అప్పారావు, రాళ్ళ రాజు, రాళ్ళ ఆనందరావు,మూడు బాధిత కుటుంబాలను, పరామర్శించి విచారణ వ్యక్తం చేశారు. బాధిత నిరాశ్రయ కుటుంబాలకు రూ 10 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. పాక్షికంగా దెబ్బతిన్న కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముందునూరి మురళీకృష్ణం రాజు మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం,విద్యుత్ వైర్లు కారణముగానే అగ్ని ప్రమాదము చోటు చేసుకుందని అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కనీసం సహాయం అందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధితులకు పక్కా గృహాలు నిర్మించి తగు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేకా చంటిబాబు, విత్తనాలు నాగేశ్వరరావు, దేవ లక్ష్మణ్, తొట్ట జమిందార్,దేవ రాము, కొల్లుబోయిన ఏసుబాబు, ధర్మవరం ఎంపీటీసీ నాని పల్లి చంటి, తదితరులు పాల్గొన్నారు..

## పేద విద్యార్థిని చదువుకు కుంచె రమణారావు 25 వేలు ఆర్థిక సాయం.




**అమలాపురం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** పేద విద్యార్థిని చదువు కొనసాగించేందుకు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు గురువారం ఆర్థిక సాయం అందజేసి ప్రోత్సాహాన్ని అందించారు. అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గ్రామంకు చెందిన ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థిని జల్లి రమ్య ఝాన్సీ రాణి నర్సింగ్ కళాశాలలో బి ఎస్ సి నర్సింగ్ కోర్సు చదువుతుంది. చదువు కొనసాగించేందుకు రమణారావు రూ. 25 వేలు ప్రోత్సాహాన్ని అందించారు. అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో రమ్యకు రూ.25వేలు చెక్కును గుడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచే రమణారావు అందజేసి విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా రమ్య ఆమె తండ్రి వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు చదువును ప్రోత్సహిస్తూన్న గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు కంచర్ల జాన్సన్ , నేరేడుమిల్లి శ్రీను, పరమట రాజేష్, బాలాజీ, గణేష్,విప్పర్తి రమేష్,అంజి,నాని తదితరులు పాల్గొన్నారు.

# ఇక అంగన్వాడీ కేంద్రాల సమాచారం సులభతరం

164 మంది వర్కర్స్, సూపర్వైజర్స్ కు 172 ఫోన్లు పంపిణీ.

**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** దశాబ్ద కాలంగా కొయ్యూరు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పడుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఆంధ్ళాల్సిన సాంకేతిక సమాచారం ఇక నుంచి సులభతరం కానుంది.ఈ మండలంలో పూర్తి స్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలు నుంచి తగిన సమాచారం అందక ఇటు అధికార్లు అటు కార్యకర్తలు పడే భాధలన్నీఇక నుంచి దూరం కానున్నాయి. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చొరవతో అందించే మొబైల్ ఫోన్లు పంపిణీ తో అందరు కార్యకర్తలు, కార్యాలయ ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లో గత కొన్నేళ్లుగా అంగన్వాడీ కార్యకర్తల నుంచి సంబధిత శాఖ మండల, జిల్లా అధికార్ల కు సమాచారం అందక ఆయా సెంటర్ల పిల్లలకు ప్రభుత్వం అందించే రాయితీలు, ప్రోత్సాహకాలు అధికారులకు వివరాలు అందక, చాల రాయితీలు పొందలేని పరిస్థితి ఉండేది. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కొయ్యూరు మండలంలో ఉన్న 164 సెంటర్ల కి (శామ్సంగ్) మొబైల్ ఫోన్లు రావటంతో వీటిని గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి దేవమణి, బిపిసిశేఖర్ ఆధ్వర్యంలో మండలాధ్యక్షులు బడుగు రమేష్ బాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి మరియూ మాజీ



జిసిసి ఛైర్మెన్ ఎంవీవీ ప్రసాద్ , సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ ఐ లు కిషోర్ వర్మ, శంకరరావులతో 164 మంది వర్కర్స్, 7గురు సూపర్వైజర్స్, 1బీపీసి లకు వీరి చేతుల మీదుగా మొబైల్స్ ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా సరైన కమ్యునికేషన్ లేక, ఉన్న మొబైల్స్ పనిచేయక నరక యాతన పడే అన్నీ ప్రాంతాల్లో కార్యకర్తలకు ఈ మొబైల్స్ పంపిణీ తో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సమాచారం సకాలంలో అధికార్ల కు చేరటంతో పాటు, వర్కర్స్ కు సులభతరం కానుండటం పట్ల ఎంపీపీ, రమేష్ బాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు కాకూరి చంద్రరావు ,



వైస్ ఎంపీపీ నూకాలమ్మ,సి ఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ లు అభినందనలు తెలిపారు.164 లో 75 ప్రధాన సెంటర్ల కు,37 మినీ అంగన్వాడీ కేంద్రాలకు వీటిని వారంతా పంపిణీ చేశారు.జిల్లాలోనే అతిపెద్దమండలమై,కమ్యునికేషన్ నేటికీ 50శాతంప్రాంతాల్లో అందక ఉన్న ఈ మండలానికి ఒకేసారి అందరికీ మొబల్స్ అందటం వీరిఅవస్థలుగుర్తించన జిల్లాకలెక్టర్కు వీరంతాకృతజ్ఞతలుతెలిపారు..ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ సింహాచలం, సూపర్వైజర్స్ కనక మహాలక్ష్మి, బిపిసి శేఖర్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నమ్మిన ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తా



మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నమ్మిన ప్రతి ఒక్కరికి అన్నివేళలా అండగా నిలుస్తానని మాజీ శాసనమండలి సభ్యులు భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు అన్నం సతీష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో సతీష్ కు అన్ని మతాలకు అతీతంగా పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు అభిమానులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు వేలాది సంఖ్యలో నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గాల అభిమానులునాయకులు అన్నం సతీష్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అంబేద్కర్ విగ్రహం వద్ద




ఏర్పాటుచేసిన కేకులు కట్ చేయడంతో పాటు నరాలశెట్టివారి పాలెం భారతీయ జనతా పార్టీ కార్యాలయం నల్లమోతు వారి పాలెం యాజలి గ్రామాలలో అభిమానులు ఏర్పాటు చేసిన కేకులను కట్ చేశారు సతీష్ ఫుడ్ పార్క్ ప్రాంగణంలో వేలాది మందికి అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించి ఏర్పాటుచేసిన కేకులను కట్ చేసి పంచి పెట్టారు కోలాహలంగా నియోజకవర్గంలో సతీష్ పుట్టిన రోజు



వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ తన పుట్టినరోజును పురస్కరించుకొని తనపై చూపించిన ప్రేమను రాగాలను ఎప్పటికీ మర్చిపోనని ప్రతి ఒక్కరిని పేరుపేరునా గుర్తు పెట్టుకుంటానని చెప్పారు తన వద్ద అధికారం ఉన్న లేకపోయినా నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు పార్టీలకు అతీతంగా నాయకులు తనను ఒక సోదరుడుగా నమ్మి ఎంతో ప్రేమను పంచుతున్నారని పేర్కొన్నారు తనకు అధికారం ఉన్న లేకపోయినా తనను నమ్మి వచ్చినా ప్రతి ఒక్కరికి ధైర్యంగా నిలబడతానని ఏటువంటి సమస్య ఉన్న పరిష్కరించేందుకు ముందుండి నడుస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు పుట్టినరోజు సందర్భంగా వివిధ గ్రామాలలో,వార్డులలో వేడుకలు నిర్వహించిన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రజల సంతృప్తి స్థాయిని మరింత మెరుగుపరచాలి



క్షేత్రస్థాయిలో సేవల నాణ్యత పెంపు పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, డిసెంబరు 10 (అఖండ భూమి న్యూస్,) :** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ (ప్రజల సంతృప్తి స్థాయి) పై మండల




స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డీఆర్వో రాము నాయక్, సర్వే ఏడి రామ్మోహన్, పిజిఆర్ఎస్ ప్రత్యేకాధికారి ఉమామహేశ్వరి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజల నిజమైన అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు ఐవిఆర్ఎస్, వాట్సాప్ గవర్నర్స్, క్యూఆర్ కోడ్ వంటి మూడు విభిన్న మాధ్యమాల ద్వారా ఫీడ్‌బ్యాక్ సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. రెవెన్యూ, రీ-సర్వే, పిజిఆర్ఎస్, గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు చేరుతున్న సేవల నాణ్యతను ప్రభుత్వం క్రమం



తప్పకుండా పరిశీలిస్తోందని వివరించారు. ప్రజలకు అందే సేవలపై ఎటువంటి లోపాలు లేకుండా, ఆలస్యం చేయకుండా, ప్రతి శాఖ అధికారి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పనితీరును అంచనా వేయడానికి థర్డ్ పార్టీ ధృవీకరణ కూడా జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. ప్రజల సంతృప్తి ప్రభుత్వ పనితీరుకు ప్రతిబింబం కాబట్టి, ప్రతి విభాగం మరింత చురుకుదనం, పారదర్శకతతో పని చేసి, సేవల నాణ్యతను మరింతగా పెంచాలని సూచించారు. అనంతరం ప్రజా అభిప్రాయం సేకరణ కోసం రూపొందించిన ప్రశ్నావళిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి, అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

## పీఎం విశ్వకర్మ యోజనపై అవగాహన నంద్యాలలో ఎం.ఎస్.ఎం.ఈ ఆధ్వర్యంలో ఒకరోజు సదస్సు






**నంద్యాల కలెక్టరేట్ డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్) :** నంద్యాల ఇండస్ట్రీస్ ఆఫీస్‌లో ఎం.ఎస్.ఎం.ఈ (%మీవీజు%) వారి ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ యోజనపై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. పీఎం విశ్వకర్మ యోజన ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రోగ్రాం యొక్క ప్రయోజనాలను మరింతగా వివరించేందుకు, వారిని ప్రోత్సహించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ యోజన శిక్షణను పూర్తిచేసుకున్న అనేక మంది అభ్యర్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం.ఎస్.ఎం.ఈ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వీరయ్య గారు, పీఎం విశ్వకర్మ యోజన యొక్క ముఖ్య లక్ష్యాలు, లభ్యమయ్యే ప్రయోజనాలు, శిక్షణ పొందిన వారికి అందించే కిట్లు మరియు రుణ సౌకర్యాల గురించి వివరించారు. శ్రీ వీరయ్య గారు మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ యోజన కింద కళాకారులు, పరంపర ఇతర వృత్తులలో నిపుణులు, టెక్నికల్ నైపుణ్యం కలిగిన వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక శిక్షణ, టూల్ కిట్ మరియు తక్కువ వడ్డీ రుణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఈ అవకాశాలను పూర్తిగా వినియోగించుకొని స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకోవాలి” అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నిపుణులు అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా శిక్షణ అనంతరం లభించే రుణ సౌకర్యాల వినియోగం, మార్కెట్ అవకాశాలు, వ్యాపార విస్తరణ, ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచే మార్గాలు వంటి అంశాలపై చర్చించారు. ఈ సదస్సులో ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ శ్రీ మహబూబ్ బాషా గారు, సి.ఎం.ఎం. శ్రీ భాస్కర్ రెడ్డి గారు, జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి శ్రీ ఎం.ఎన్.వి. రాజు గారు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి గారు, సక్సెస్ఫుల్ పారిశ్రామికవేత్త శ్రీ హరినాథ్ గారు తదితరులు పాల్గొన్నారు.అభ్యర్థులను ఉత్సాహపరిచేలా, వారి ప్రతిభను గుర్తించేలా ఈ అవగాహన సదస్సు ఉపయోగపడిందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

## జిల్లా సర్వీసుల మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల ప్రతినిధి డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సర్వీసుల మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా సానుకూల అవగాహన పెంపు, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్స్, జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు సంబంధించిన సంసిద్ధత, సేవల విజిబిలిటీ వంటి పలు కీలక అంశాలపై సమీక్ష జరిగింది. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రామునాయక్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాన్ని మెరుగుపరచే దిశగా నంద్యాల జిల్లా అన్ని పారామీటర్లలో రాష్ట్రంలో టాప్ టెన్ లో నిలిపేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సేవల నాణ్యత, ప్రజలకు అందుతున్న ఫలితాలు, ఫిర్యాదుల పరిష్కారం, పారదర్శక వ్యవస్థ వంటి అంశాల్లో ఏ పారామీటర్‌లోనూ జిల్లా దిగువ స్థానంలో లేకుండా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూచించిన మార్గదర్శకాలను జిల్లా స్థాయిలో అధికారులు కట్టుబడి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖ ప్రజలకు చేరువ కావాలనీ, వారి సమస్యలు తక్షణమే పరిష్కరించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అంతేకాక, ఉత్తమ ప్రాక్టీసుల ఆధారంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి చర్యలను విజయగాధల రూపంలో రూపొందించే పనిపై శాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచే విధంగా మంచి పద్ధతులను ప్రదర్శిస్తూ, ప్రజలకు ఉపయోగకరమైన సేవలను మరింత ప్రభావవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవల అందుబాటు కల్పించేందుకు అందరూ సమన్వయంతో, కట్టుదిట్టంగా పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## అఖండ 2 రిలీజ్ నందికొట్కూరులో అభిమానుల భారీ సంబరాలు..



**నందికొట్కూరు డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పటేల్ కూడలిలో నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 సినిమా విడుదల సందర్భంగా అభిమానులు గురువారం రాత్రి ఘనంగా వేడుకలు నిర్వహించారు. బాలయ్య కట్‌ఔట్‌కు పాలాభిషేకం చేస్తూ, డీజే సంగీతంతో నృత్యాలు చేస్తూ, బాణాసంచా కాల్చి పట్టణంలో ఉత్సాహాన్ని నింపారు. తరువాత అభిమానులు ర్యాలీగా బయలుదేరి సినిమాపై తమ ఆనందాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలయ్య అభిమానులు చట్టమురళి, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 13 న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ ను సద్వినియోగం చేసుకోండి

వాహనదారులకు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాసరావు సూచన.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ హై కోర్టు,(అమరావతి) ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ (13 డిసెంబర్ 2025) సందర్భంగా పెడింగ్ లో ఉన్న ఈ చలాన్ల ను కాంపౌండ్ చేయుటకు ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్టు సి ఐ ఈ ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు కొయ్యూరు సర్కిల్ మరియు కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్ లో ఉన్న ఈ - చలాన్లు కలిగిన వాహనదారులు అంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సి ఐ ఈ ప్రకటనలో తెలిపారు. అలాగే 2024 మరియూ 2025 సంవత్సరాలకు సంబధించిన ఈ చలాన్లు గణనీయంగా పెండింగ్ లో ఉన్నందున ఆన్లైన్ లో పరిశీలించి లోక్ అదాలత్ అందిస్తున్న సౌకార్యాన్ని వినియోగించుకోవాలని సి ఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ లు ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## దివ్యాంగ సోదర సోదరీమణుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు





**ఆలమూరు, డిసెంబర్ 11(అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల పరిరక్షణ సమితి కొత్తపేట నియోజకవర్గం 4 మండలాల దివ్యాంగు సోదర సోదరీమణుల ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం ఆలమూరు మండలం చొప్పెల్ల నేషనల్ హైవే దగ్గరలో వారాహి నగర్ లేఔట్ లో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు కొత్తపేట నియోజకవర్గ దివ్యంగ సోదరులందరూ ఘనంగా జరుపుకున్నారు.విభిన్న ప్రతిభావంతుల మాజీ అధ్యక్షులు మేడపాటి పాపిరెడ్డి, విభిన్న ప్రతిభావంతుల పరిరక్షణ సమితి గ్రూప్ అధ్యక్షులు మామిడి శెట్టి వెంకట రామారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.అమలాపురం,రావులపాలెం,ఆత్రేయపురం, కొత్తపేట, రామచంద్రపురం, కడియం మండలం మురమండ కాకినాడ ఆయా జిల్లాల నుంచి వచ్చిన దివ్యాంగ సోదరులందరూ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏడు వరాలు అంశంపై చర్చకు వచ్చాయి.ఈ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,మందకృష్ణ మాదిగ అన్నకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.సమస్యల పైన కూడా చర్చించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రూపు జనరల్ సెక్రెటరీ వై లక్ష్మి నరసింహ ఆచార్యులు(బుజ్జిరావు), దాసరి వెంకటేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు రామలక్ష్మి, చింతలూరు కే రామలక్ష్మి, ధవళేశ్వరం నూకల శ్రీనివాస్, సోము పోతురాజు, అమలాపురం దివ్యాంగుల గ్రూప్ సభ్యులు సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్లను సత్కరించిన ఎస్పీ వరదరాజన్.



**యానం డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** యానాం మెట్టకూరు మూడుతూముల వద్ద 30-11-25 న సుమారు 4 లక్షల రూపాయల నిషేధిత పొగాకు ఖైనీ తదితర ఉత్పత్తుల ప్యాకెట్లను అక్రమంగా రవాణా చేస్తున్న టాటా వ్యాన్ ను చాకచక్యంగా పట్టుకున్న కానిస్టేబుళ్లు పబ్బినీడి ఏసురాజు ఎస్.జి.హెచ్.సి 2960, పబ్బినీడి ఏసుబాబు ఎస్.జి.హెచ్.సి 2954, హోమ్ గార్డ్ మెల్లం శివ శంకర్ 2521,నల్లా సురేష్ ల బృందాన్ని బుధవారం ఎస్పీ వరదరాజన్ ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు పునీత్ రాజ్,కట్టా సుబ్బరాజు,శేరు నూకరాజు,కవల రమణమూర్తి,పెదపాటి బాబి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో జరిగిన మండల టిడిపి అధ్యక్షుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో పాల్గొన్న పోతుల మోహనరావు






**కాకినాడ జిల్లా గండేపల్లి డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులతో శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తెలుగుదేశంపార్టీని గ్రామాల్లో ప్రతిష్ట పరచాలని ప్రతి కార్యకర్తకు అండగా ఉండి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని అన్నారు. పార్టీని సంస్థాగతంగా కూడా బలోపేతం చేసేందుకు మండల స్థాయిలోను గ్రామస్థాయిలోనూ అనుబంధ విభాగాల అన్ని కమిటీలు ఏర్పాటు చేశామని పోతుల మోహనరావు తెలియజేశారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



**కర్నూలు ప్రతినిధి డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్) :** అన్న క్యాంటీన్ ద్వారా నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని అన్న క్యాంటీన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ క్యాంటీన్‌లో అందిస్తున్న భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత, పాత్రల శుభ్రత, భోజనం చేసే ప్రాంతం, కూర్చునే సౌకర్యాలు, టోకెన్ వ్యవస్థ, తాగునీటి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం క్యాంటీన్ సిబ్బంది, భోజనం చేస్తున్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడి, భోజనం ఎలా ఉంది అని వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భోజనం చేస్తున్న వారిలో ఒక వ్యక్తి మాట్లాడుతూ…”మా బంధువు మూడు రోజుల క్రితం ఆస్పత్రిలో చేరారు, అన్న క్యాంటీన్‌లోనే ఉదయం, మధ్యాహ్నం, రాత్రి భోజనం చేస్తున్నాము. తక్కువ ధరకు మంచి నాణ్యతతో భోజనం లభిస్తోంది. బయట కంటే ఇక్కడి భోజనం చాలా బాగుంది” అని తెలిపారు. మిగిలిన వారు కూడా భోజనం రుచిగా ఉందని తెలిపారు. అన్న క్యాంటీన్ నిర్వహణలో లోపాలు ఉండకూడదని, పరిశుభ్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. భోజన నాణ్యతపై రోజువారీ తనిఖీలు నిర్వహించి, రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు ఉన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

శుక్రవారం 12 - 12 - 2025

## జిల్లాలో తాగునీటి అవసరాల కోసం టి.బి.డ్యాం నుండి ఏప్రిల్ లో 30 రోజులు నీరు వదలాలి

### జనవరి 10 లోగా ఎంఐ ట్యాంకులు , ఎస్ఎస్ ట్యాంకులు నిండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి





**కర్నూలు ప్రతినిధి డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్) :** జిల్లాలో తాగునీటి అవసరాల కోసం టి.బి.డ్యాం నుండి ఏప్రిల్ లో 15 రోజులు కాకుండా 30 రోజులు నీరు వదలాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి టీబీ డ్యాం ఎస్ ఈ ని కోరారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో తుంగభద్ర డ్యాం నుండి నీటి విడుదల, వినియోగం తదితర అంశాలపై టీబీ డ్యాం ఎస్ ఈ, ఇరిగేషన్ , ఆర్డబ్ల్యూఎస్ ,హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ ఈ లు తదితర అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తుంగభద్ర డ్యాం నుండి నీటి విడుదలపై అధికారులతో చర్చించారు..జనవరి 10 వ తేదీ వరకు తాగునీటికి,పంటలకు వదలడం జరుగుతుందని, తదుపరి ఏప్రిల్ లో తాగునీటి అవసరాలకు 15 రోజులు వదిలేందుకు బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ ఈ నారాయణ నాయక్ కలెక్టర్ కు వివరించారు. ఏప్రిల్ లో 15 రోజులే వదిలితే తాగునీటికి ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని, తుంగభద్ర డ్యామ్ నుండి ఎమ్మిగనూరు దగ్గర ఉన్న గుడేకల్లు చేరుకోవటానికి 15 రోజులు పడుతుందని, అందువల్ల 30 రోజులు నీటిని వదలాలని, ఈ అంశంపై స్పెషల్ సి.ఎస్ గారితో మాట్లాడి 30 రోజులు నీరు వదలాలని కోరతామని కలెక్టర్ తెలిపారు..టీబీ బోర్డు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి 30 రోజులు నీటిని విడుదల చేసేలా నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ ఎస్ ఈ కి తెలియచేశారు..ఈ అంశంపై ఇరిగేషన్ ఎస్ ఈ కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు ఆలస్యమైన పక్షంలో, అవసరాన్ని బట్టి జూలై నెలలో కూడా మరొకసారి నీరు వదిలేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టీబీ డ్యాం ఎస్ ఈ కి సూచించారు. జిల్లాలోని అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను జనవరి 10 లోపు తుంగభద్ర నది నీటితో నింపే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదేశించారు. ఏప్రిల్ మాసంలో వదిలే నీటిని తాగు నీటికి మాత్రమే వాడుకోవాలని, రైతులు రెండవ పంట వరి కి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. కర్నూలు కార్పొరేషన్ లో నీటి ఎద్దడి రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటిని వదిలే లైన్ మెన్లు, ఫిట్టర్ల తో సమావేశం నిర్వహించి, ఎక్కడా పైపులు లీకేజీ లేకుండా చూసుకోవాలని, నిర్ణీత సమయానికి మాత్రమే నీటిని వదిలి, నీటిని పొదుపుగా వాడే విధంగా ఆదేశాలు జారీ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సుంకేసుల నుండి కర్నూలు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వరకు పైప్ లైన్ పనులను మార్చి లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆదోని ఎస్ఎస్ ట్యాంకు మరమ్మతులను వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య , తుంగభద్ర బోర్డు ఎస్ ఈ నారాయణ నాయక్ , కర్నూలు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి , డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ , జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి , డిపిఓ భాస్కర్ , మున్సిపల్ డెప్యూటీ ఇంజనీర్లు , ఆదోని , గూడూరు , ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## బాలుడి చికిత్సకు సీఎం సహాయ నిధి అండ

### ఎల్ఓసిని అందించిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి



**డోన్ (ప్యాపిలి) డిసెంబర్ 11(అఖండ భూమి న్యూస్) :** ప్యాపిలి మండలం చిన్నపుదిల్లా గ్రామానికి చెందిన 12 ఏళ్ల అరువ జీవన్ అనే బాలుడికి తల భాగంలో అత్యవసర శస్త్రచికిత్స అవసరమైన పర్యవసానంగా, చికిత్స ఖర్చుల భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయల) విలువైన ఎల్ఓసి ని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బాలుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అత్యవసర వైద్య సేవలు అందించడంలో సీఎం సహాయ నిధి ఒక గొప్ప ఆదరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. బాలుడు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బాలుడి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల సంతృప్తి స్థాయిని మరింత పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, డిసెంబర్, 11(అఖండ భూమి న్యూస్) :** పెన్షన్లు, రేషన్ పంపిణీ, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, ఆసుపత్రులలో రోగులకు సేవలు, తదితర అంశాలలో ప్రజల సంతృప్తి స్థాయిని మరింత పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు వివరించారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం పెన్షన్లు, రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు, ఆర్టీసీ, ధాన్యం సేకరణ, తదితర ప్రభుత్వ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయి, కలెక్టర్ల కాన్ఫరెన్స్ సంసిద్ధత అంశాలపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ పెన్షన్లు, రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య సేవలు వంటి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సేవలలోనూ అవినీతికి తావులేకుండా ప్రజల సంతృప్తిస్థాయిని పెంచేలా అధికారులు పనిచేయాలని, లబ్ధిదారుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా ఉండాలన్నారు. ముఖ్యంగా పెన్షన్లను లబ్దిదారులకు ఇంటివద్దే అందించాలని, అవినీతికి తావులేకుండా లబ్ధిదారులతో మర్యాదపూర్వకమైన ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ సేవలు గురించి ప్రజలలో అవగాహన కలిగించి, దళారీ వ్యవస్థ, అవినీతికి తావు లేకుండా రిజిస్ట్రేషన్ సేవలుండేలా కలెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి , డిపిఓ భాస్కర్ , డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , డిఎస్ఓ వెంకట రాముడు , సిపిఓ భారతి , డిస్టిక్ రిజిస్ట్రార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు

### కౌతాళం మండలం కుంబలనూరు పంచాయతీ సెక్రెటరీని సస్పెండ్ చేయండి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**కర్నూలు కలెక్టరేట్ డిసెంబర్ 11 (అఖండ భూమి న్యూస్) :** పెన్షన్ల పంపిణీ, చెత్త సేకరణ తదితర అంశాలపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను హెచ్చరించారు. చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించని కౌతాళం మండలం కుంబలనూరు పంచాయతీ సెక్రెటరీని సస్పెండ్ చేయాలని కలెక్టర్ డిపివో ను ఆదేశించారు.కుంబలనూరు గ్రామంలో 90 శాతం మంది చెత్త సేకరించడం లేదని ఫిర్యాదు చేశారని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ చేయకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పాజిటివ్ పర్సెప్షన్ అంశంపై జడ్పీ సీఈవో, డిఆర్డిఏ పిడి, డిపివో తదితరులతో సమీక్షించారు. పెన్షన్ల పంపిణీ, చెత్త సేకరణ అంశంపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. కోసిగి, మంత్రాలయం, ఆదోని, పత్తికొండ, దేవనకొండ, కౌతాళం మండలాల్లో ఇంటింటికీ వెళ్లి పెన్షన్ లు పంపిణి చేయడం లేదని, పెన్షన్ పంపిణీ లో డబ్బులు తీసుకుంటూ ఉన్నారని, మర్యాదగా మాట్లాడడం లేదని ఫిర్యాదులు వచ్చాయని, సంబంధిత పెన్షన్ పంపిణీ అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జడ్పీ సీఈవో, డి ఆర్ డి ఏ పిడి ని ఆదేశించారు. రెవెన్యూ కు సంబంధించి ఫిర్యాదు లు వచ్చిన ఇద్దరు వీఆర్వోలు, ఏడు మంది విలేజ్ సర్వేయర్లపై కూడా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని పంచాయతీ సెక్రెటరీలను, పెన్షన్ పంపిణీ చేసే అధికారులను హెచ్చరించాలని కలెక్టర్ జిల్లా అధికారుల ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డిపిఓ భాస్కర్ , డి ఆర్ డి ఏ పిడి రమణా రెడ్డి, పాల్గొన్నారు.

## చేదు అని చిన్నచూపు చూడకండి.. వేపతో వెలకట్టలేనన్ని ప్రయోజనాలు











వేపాకు అనేది అందరికీ సులభంగా దొరకుతుంది. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని చెబుతుంటారు. అనేక ఔషధ గుణాలు ఉన్న ఈ మొక్క రుచి చేదుగా ఉన్నప్పటికీ ఆరోగ్యానికి మాత్రం అనేక ప్రయోజనాలు కలిగిస్తుందంట. కాగా, అవి ఏవో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సల్లో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సల్లో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం.

వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది. వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, ని ర్ధి ష్ట ప రి మి ం తి లో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది.

శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు. శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు.

ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు. ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు.

అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది. అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది.

## ఫోన్ ఎక్కువగా చూడటం వలన బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా?












ప్రస్తుతం బ్రెయిన్ ట్యూమర్ కేసులనేవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. తీసుకుంటున్న ఆహారం, జీవన శైలి, వర్క్ ప్రెషర్ ఇలా చాలా కారణాల వలన అనేక మంది బ్రెయిన్ ట్యూమర్ బారిన పడుతున్నారు. మెదడులో కణితి కనిపించడాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కాగా, నేడు ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం. కాబట్టి అసలు బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏంటి? ఎక్కువగా ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అనే విషయాల గురించి తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం.

బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు. బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు.

అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు. అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు.

బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట. బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట.

అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట. అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట.

## స్టార్ హొటళ్లలో చెఫ్‌లు తెల్ల టోపీలు ఎందుకు ధరిస్తారు? అసలు కారణం ఇదే!



నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు.. స్టార్ హొటళ్ళు, రెస్టారెంట్లలో వివిధ వంటకాలు తయారు చేసే చెఫ్‌లు పూర్తి అర్హతలు ఉండే ఆ ఉద్యోగానికి వస్తారు. చెఫ్‌గా ఉండటం కూడా ఒక వృత్తి.. ఇలా ఎందుకు ధరిస్తారోనని మీరెప్పుడైనా ఆలోచించారా?

### చెఫ్‌లు తెల్లటి టోపీలు ఎందుకు ధరిస్తారు?

చెఫ్‌లు ధరించే తెల్ల టోపీని పాక కళకు చిహ్నంగా భావిస్తారు. దీనిని ధరించడం కేవలం ఒక సంప్రదాయం కాదు, ఇది ఒక ఫ్యాషన్. దీని వెనుక అనేక నిర్దిష్ట కారణాలు ఉన్నాయి. అవి చెఫ్‌లు ధరించే ఈ తెల్ల టోపీని టోక్ లేదా టోక్ బ్లాంచ్ అంటారు. 100 మడతలు ఉన్న టోపీ పాక నైపుణ్యాన్ని సూచిస్తుంది. మొత్తంమీద మడతలు ఉన్న ఈ స్థూపాకార టోపీని చెఫ్ వృత్తికి చిహ్నంగా చెబుతారు.

**రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు**

మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి?

**ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం**

**తెల్ల టోపీ చరిత్ర:**

టోక్ బ్లాంచ్ ధరించే చెఫ్‌ల ఆచారం 18వ శతాబ్దంలో ఫ్రాన్స్‌లో ఉద్భవించింది. ప్రసిద్ధ చెఫ్ మేరీ-ఆంటోయిన్ కారమ్ చెఫ్ టోక్ అనే తెల్లటి కోటును ప్రవేశపెట్టారు. గతంలో ఫ్రెంచ్ చెఫ్‌లు కాస్క్ ఎ మాచే అనే స్టాకింగ్ క్యాప్‌ను ధరించేవారు. తరువాత వంటగది పరిశుభ్రతకు సంబంధించిన కారణాల వల్ల వారు తెల్లని దుస్తులు ధరించడం ప్రారంభించారు. ఆ తర్వాత నైపుణ్యం, వృత్తి నైపుణ్యాన్ని సూచించడానికి చెఫ్‌లు 18-అంగుళాల తెల్లని టోపీలను ధరించడం ప్రారంభించారు.

**ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?**

**ఆరోగ్య కారణాల వల్ల తెల్ల టోపీ:**

చెఫ్‌లు టోపీలు ధరిస్తారు. సంప్రదాయం కోసం మాత్రమే కాదు. ఇది ఒక ఫ్యాషన్ స్టేట్‌మెంట్. వంట చేసేటప్పుడు భద్రత, పరిశుభ్రతను కాపాడుకోవడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వంటగది పరిశుభ్రత కారణాల వల్ల చెఫ్‌లు ఈ పొడవైన తెల్లటి టోపీలను ధరిస్తారు. ఇది ఆహారంలోకి జుట్టు రాకుండా నిరోధిస్తుంది. ఇది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి వీలు కల్పిస్తుంది. మరొక కారణం ఏమిటంటే ఈ టోపీలు చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉంటాయి. వంట చేసేటప్పుడు శరీరం వేడిగా ఉంటుంది. దీనివల్ల చెమట పడుతుంది. అందువల్ల చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉన్న ఈ టోపీలను చెఫ్‌లు పరిశుభ్రత కారణాల వల్ల ధరిస్తారట. ఇది చెఫ్‌లు పనిలో వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణను కొనసాగించడానికి సహాయపడుతుంది.

**మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్‌తో మార్కెట్ షేక్!**

అయితే, నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు, పిల్‌బాక్స్ టోపీలు, బేస్‌బాల్ క్యాప్‌లను ధరిస్తారు.